# మైనంపల్లి గ్రామపంచాయతీలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

**దేవరకొండ నీలగిరి వార్త**

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం మైనంపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అల్బేడోజల్ మాత్రలను స్థానిక సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ వేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులు తప్పనిసరిగా మాత్రలు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి . స్వాతి. మాజీ ఉప సర్పంచ్ వెంకట్.కొర్ర శ్రీను. లైన్ మెన్ శివ.పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్. పాఠశాల ఉపాధ్యాయులు జగదీష్. అంగన్వాడీ ఆయా కళ్ళమ్మ.తదితరులు ఉన్నారు.




# దేవరకొండ నుండి హైదరాబాద్ ఎలక్ట్రికల్ డీలక్స్ బస్సు

## ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్న డిపో మేనేజర్ విజయ కుమారి

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడం కోసం నూతనంగా ఎలక్ట్రికల్ డీలక్స్ బస్సును ప్రారంభించినట్లు దేవరకొండ డిపో మేనేజర్ విజయ కుమారి తెలిపారు. దేవరకొండ డిపోలో నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి డిపో మేనేజర్ విజయ కుమారి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సంస్థ పనితీరును మరింత మెరుగుపరచడం, ప్రయాణికులకు అందుబాటులో మెరుగైన మరియు సులభతరమైన రవాణా సేవలను అందించడమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.?ఈ సమావేశంలో డిపోకు చెందిన కీలక అధికారులు, సిబ్బంది పాల్గొని తమ అభిప్రాయాలను మరియు సలహాలను పంచుకున్నారు. సంస్థ అభివృద్ధిలో ప్రతి ఉద్యోగి పాత్ర అత్యంత కీలకమని, సమన్వయంతో కూడిన పనితీరుతోనే ఉత్తమ ఫలితాలు సాధించగలమని వక్తలు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పడాల సైదులు - అసిస్టెంట్ డిపో మేనేజర్,దీప్‌లాల్ - ఏడిసి టీ ఐ త్రీ ,నారాయణ - ఏవి,కృష్ణయ్య - స్టేషన్ మాస్టర్, సమద్ - సేఫ్టీ వార్డెన్ వీరితో పాటు డిపోలోని డ్రైవర్లు, కాంట్రాక్ట్ సిబ్బంది మరియు ఇతర సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# దేవరకొండ 16వ వార్డులో ప్రజల భద్రత కోసం చెట్ల కొమ్మల తొలగింపు

## చొరవ తీసుకున్న కౌన్సిలర్ రూప్ల నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని 16వ వార్డు పరిధిలో విద్యుత్ తీగలకు తగులుతున్న ప్రమాదకరమైన చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ రూప్ల నాయక్ పర్యవేక్షించారు.?వర్షాకాలం దృష్ట్యా గాలి వానలకు చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ తీగలపై పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున, స్థానిక ప్రజల కోరిక మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు కౌన్సిలర్ తెలిపారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా మరియు పాదచారులకు, వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అత్యవసరంగా ఈ పనులు పూర్తి చేయించారు.?ఈ సందర్భంగా కౌన్సిలర్ రూప్ల నాయక్ మాట్లాడుతూ, “ప్రజల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యత. వార్డులో ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కరించడానికి కృషి చేస్తున్నాం. స్థానికులు తమకు అందుబాటులో ఉండి సమస్యలను తెలియజేస్తున్నందుకు ధన్యవాదాలు,” అని పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వార్డు ప్రజలు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# నడిగూడెం సారంగజేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

**నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి:**

నడిగూడెం మండల కేంద్రంలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో వేంచేసి యున్న శ్రీ సారంగేశ్వర స్వామికి మాస శివరాత్రి పురస్కరించుకొని ఆరుద్ర నక్షత్రం సోమవారం రావటంతో శివయ్యకు తహసిల్దార్ మంగ, గ్రామ సర్పంచి దున్నా శ్రీనివాసులు ప్రత్యేక అభిషేకములతో పూజ కార్యక్రమాలు నిర్వహించారు.పూజా కార్యక్రమాల అనంతరం తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ పూజారి రాజశేఖర్ శర్మ అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు బాణాల నాగరాజు,గుండు విజయరామరావు,లావూరి బాలాజీ,భవిరిశెట్టి సత్యనారాయణ,దున్నా ప్రవీణ్,చల్లా రత్నం, వందనపు దయాకర్, బోనగిరి ఉపేందర్, రామ్ రెడ్డి శివ, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# చేనేత సంఘం విజేత కర్నాటి వెంకటేశంకు మాజీ ఎమ్మెల్యే అభినందనలు

**గట్టుప్పల్, నీలగిరి వార్త ప్రతినిధి,జులై 13:**

గట్టుప్పల్ చేనేత సహకార సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన కర్నాటి వెంకటేశం మునుగోడు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో విజయం సాధించిన వెంకటేశంను ప్రభాకర్ రెడ్డి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. చేనేత సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తూ సభ్యుల ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని ఆయన సూచించారు. సంఘం పురోగతికి అందరి సహకారంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, చేనేత సంఘ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# ఆరుద్ర నక్షత్రం వేళ శివాలయంలో విశేష పూజలు

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జూలై 13:**

గట్టుప్పల్ మండల కేంద్రంలోని శివాలయంలో సోమవారం ఆరుద్ర నక్షత్రం, మాస శివరాత్రి సందర్భంగా విశేష పూజలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రం కావడంతో తెల్లవారుజాము నుంచే ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగగా, భక్తులతో సందడిగా మారింది. బ్రహ్మశ్రీ వెంకట రమణ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల మధ్య గణపతి పూజ, పుణ్యాహవచనం, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సహస్రనామార్చన, మహాలింగార్చన, గోపూజ తదితర విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. స్వామి అమ్మవార్లకు నైవేద్యాన్ని నివేదనగా చే మంగళ హారతులు ఇచ్చారు.పూజా కార్యక్రమాల అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో అత్యంత భక్తిపారవశ్యంతో సాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు చెన్నకేశవ, ఆలయ కమిటీ అధ్యక్షులు గంజి కృష్ణయ్య, నామని గోపాల్, చిలుకూరు అంజయ్య, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# యంగ్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్సీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్

## ఇంటర్మీడియట్ మొదటి ఎంపీసీ సంవత్సరం స్పాట్ అడ్మిషన్స్

## ఆసక్తి గల విద్యార్థినిలు కళాశాలలో స్పాట్ అడ్మిషన్ కు హాజరు కావాలి

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ శివారు పెంచికల్పహాడ్ గల యంగ్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్సీ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఈనెల 16న స్పాట్ అడ్మిషన్ల నిర్వహిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ సావిత్రి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపీసీ ఫస్టియర్ లో 30 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థినిలు టిసి తో వచ్చి కళాశాలలో సీటు పొందవచ్చు అని ఒక ప్రకటనలో తెలిపారు.








# జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అల్బెండజోల్ మాత్రల పంపిణీ...

**నీలగిరి వార్త**

జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ నులి పురుగుల నివారణ కోసం అల్బెండజోల్ మాత్రలను ప్రభుత్వ హైస్కూల్ (కాలేజ్ గ్రౌండ్) మరియు ప్రభుత్వ బాలికల పాఠశాల మంథని ప్రాంగణంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్,స్థానిక కౌన్సిలర్ మారుపాక నిహారిక హాజరై విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ పాఠశాలల్లో ఉన్న సదుపాయాలు,మధ్యాహ్న భోజన నాణ్యత తదితర అంశాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. బాలికల పాఠశాలలో ఉన్న పెద్ద చెట్టు కొమ్మలు విరిగే ప్రమాదం ఉందని ఉపాధ్యాయులు తెలియజేయగా, ఆ చెట్టును తక్షణమే తొలగించే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.విద్యార్థులు శారీరకంగా,మానసికంగా దృఢంగా ఎదిగేలా అన్ని విధాల చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు.అలాగే మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు మున్సిపల్ చైర్మన్ ని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో శంకరమ్మ ఎం.ఎల్.హెచ్.పి,మేరీ సపూర్ణ సి ఎస్ ఓ,డా.విజయ్,ఎం. శ్రీనివాస్ ఎం పి హెచ్ ఈ ఓ, శ్రావణి ఎం ఎల్ హెచ్ పి,శ్వేత ఏఎన్ఎం,దామోదర్ (హెల్త్ అసిస్టెంట్),ఆశా వర్కర్లు, ప్రజాప్రతినిధులు జంబోజు సమ్మయ్య,లైశెట్టి రాజు, ప్రభుత్వ బాలుర పాఠశాల హెడ్ మాస్టర్ సురేష్, ప్రభుత్వ బాలికల పాఠశాల హెడ్ మాస్టర్ ఎస్.సుమలత, భరత్ రెడ్డి,కొమురోజు శ్రీనివాస్ పిడి తదితరులు పాల్గొన్నారు...



# ప్రజావాణిలో 20 అర్జీలు స్వీకరణ సమస్యల సత్వర పరిష్కారానికి కమిషనర్ ఆదేశాలు

**నీలగిరి వార్త**

కరీంనగర్ నగరపాలక సంస్థ కళాభారతిలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ వివిధ డివిజన్ల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 20 అర్జీలను స్వీకరించారు. వీటిలో టౌన్ ప్లానింగ్‌కు 15, ఇంజనీరింగ్‌కు 1, రెవెన్యూకు 2, శానిటేషన్‌కు 1, బర్త్ అండ్ డెత్ విభాగానికి 1 దరఖాస్తు వచ్చింది. ఆక్రమణల తొలగింపు, అనధికార నిర్మాణాలు, పన్ను సవరణ, కొత్త ప్రాపర్టీలు, నల్లా కనెక్షన్, తాగునీటి సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు అందాయి. ప్రజావాణికి వచ్చిన ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పరిశీలించి పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ అయాజ్, డిప్యూటీ కమిషనర్ ఖాధర్ మోహియోద్దిన్, అసిస్టెంట్ కమిషనర్ రాజమనోహర్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# తిమ్మాపురం (202) పోలింగ్ కేంద్రంలో ముమ్మరంగా ఎమ్యునరేషన్ ఫారాల ఆన్‌లైన్ నమోదు

**దేవరకొండ నీలగిరి వార్త**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ -2026 కార్యక్రమంలో భాగంగా, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సూచనల మేరకు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాంకునావత్ బిక్కు నాయక్ , నేరేడుగొమ్ము క్లస్టర్ కోఆర్డినేటర్ గిరి యాదయ్య పర్యవేక్షణలో నేరేడుగొమ్ము మండలం తిమ్మాపురం గ్రామం (పోలింగ్ కేంద్రం--202) పరిధిలో ఎమ్యునరేషన్ ఫారాల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది. బూత్ లెవల్ ఏజెంట్ బిఎల్ఏ పంబాల పర్వతాలు, నేరేడుగొమ్ము కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇప్ప బస్వారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించి, అవసరమైన పత్రాలను పరిశీలిస్తూ అక్కడికక్కడే ఎమ్యునరేషన్ ఫారాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. గత రెండు రోజులుగా మందకొడిగా సాగిన నమోదు ప్రక్రియ నేడు ప్రత్యేక కార్యాచరణతో వేగం పుంజుకుంది. ఓటర్లను ప్రత్యక్షంగా కలిసి సర్ -2026 కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించడంతో పాటు ఓటర్ల సందేహాలను నివృత్తి చేయడం ద్వారా నమోదు ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ సందర్భంగా బి ఎల్ ఎ పంబాల పర్వతాలు మాట్లాడుతూ, తిమ్మాపురం పోలింగ్ కేంద్రం పరిధిలో మిగిలిన అతి కొద్ది మంది ఓటర్ల ఎమ్యునరేషన్ ఫారాల నమోదును రేపటిలోగా పూర్తి చేయడానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు కావడం ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎంతో



ముఖ్యమని అన్నారు. నేరేడుగొమ్ము కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇప్ప బస్వారెడ్డి మాట్లాడుతూ, ఓటు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, భవిష్యత్ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలంటే ప్రస్తుతం జరుగుతున్న - సర్ 2026 ప్రక్రియలో ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా పాల్గొని ఎమ్యునరేషన్ ఫారాన్ని సమర్పించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# హుజురాబాద్ పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో నేడు జాతీయ నలిపురుగుల నిర్మూలన దినం నిర్వహించడం జరిగింది.

" ఒక చిన్న మాత్రం... పిల్లల ఆరోగ్యానికి గొప్ప రక్షణ."

" నలిపురుగుల నివారణ మాత్ర ప్రతి చిన్నారి హక్కు - ప్రతి తల్లిదండ్రుల బాధ్యత. "

**హుజురాబాద్ టౌన్, జూలై 13నీలగిరి వార్త**

ముఖ్యఅతిథిగా హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి శ్రీ రొంటాల సుహాసిని మనోజ్ రావు గారు జాతీయ నలిపురుగుల నిర్మూలన దినం సందర్భంగా 1 నుండి 19 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలకి ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేయడం జరిగింది పాఠశాలలో మరియు అంగన్వాడీ కేంద్రాల వద్ద ఉచితంగా ఇవ్వబడుతుంది. ఈ కార్యక్రమంలోఋజూ హిమబిందు గారు, డిప్యూటీ ఐవీఎూ ప్రభుదాస్ గారు, పాఠశాల ఎవీ తిరుమల గారు, జఋూా సుగుణ గారు, కౌన్సిలర్స్ సునీత గారు, శ్రీలేఖ గారు, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# బాల్యంపై భారం ... పుస్తకాల బరువుతో వంగిపోతున్న చిన్నారులు

## చిన్న వయస్సులో వెన్నెముకపై సామర్థ్యాన్ని మించి భారం

## అమలుకు నోచుకోని విద్యాహక్కు చట్టం

**నీలగిరి వార్త**

బాల్యంపై భారం పెరిగిపోతోంది. వారిని పుస్తకాల బరువు కుంగదీస్తోంది. కిలోల కొద్ది బరువును వీపుపై మోస్తూ అనారోగ్యం భారిన పడాల్సి వస్తోంది. పలు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు తమ లాభాపేక్ష కోసం ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నాయి. విద్యాహక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. అవసరంలేని, అర్హతకు మించిన పుస్తకాలను కొనుగోలు చేయించి విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నాయి. వాస్తవానికి నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులకు అసలు పుస్తకాలు ఉండొద్దని చట్టం పేర్కొంటుంది. కానీ ఈ నిబంధనలేవి అమలవడం లేదు. అంతేనా పలు ప్రైవేటు పాఠశాలలు పుణ్యమా అని ఒకటి రెండు తరగతుల విద్యార్థులే 30 నుంచి 45 పుస్తకాలను మోస్తున్నారు. విద్యార్థులకు తరగతి గదులే సరిపడా లేని పలు పాఠశాలల్లో ఇక లాకర్ల సదుపాయం ఎక్కడ ఉంటుందనే వాదన వినిపిస్తోంది. కానీ ఇలాంటి పాఠశాలలను అధికారులు పట్టించు కోవడంలే దని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు మారిన ఫ్యాషన్ పోకడలను అనుసరించి విద్యార్థులు నడుం కిందకు బ్యాగు వేసుకుం టున్నారు. ఇలా వేసుకోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అయితే ఈ ఏడాది అకాడమిక్ క్యాలెండర్ ను విడుదల చేసిన ప్రభుత్వం పది బ్యాగ్ లెస్ డేస్ ను నిర్వహించాలని, నెలలో ప్రతీ మూడో శనివారం నో బ్యాగ్ డేగా పాటించాలని నిర్ణయం తీసుకుంది.

**అవసరం లేని పుస్తకాలతో అధిక భారం..**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆరు సబ్జెక్టులకు సంబంధించి ఆరు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు ఉంటాయి. కానీ ప్రైవేటు పాఠశాలల్లో మాత్రం అందకు విరుద్ధంగా తల్లిదండ్రులపై ఆర్థికభారాన్ని మోపుతూ ఒకటి రెండు తరగతులు చదివే విద్యార్థులకు 10 నుంచి 15 పుస్తకాలు, ఒక్కో సబ్జెక్టుకు వర్క్ బుక్, హోంవర్క్, ప్రాజెక్టు పని ఇలా మూడేసి పుస్తకాలు కొనుక్కోవాలని చెబుతున్నారు.



హై స్కూల్ విద్యార్థుల పుస్తకాలు, నోట్ బుక్కులు, మొత్తం 20 నుంచి 25 పుస్తకాలు అవుతుండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని పాఠశాలలు ఎక్స్ట్రా కరిక్యులమ్ పేరుతో పలు పబ్లికేషన్స్ రూపొందించిన పాఠ్యపుస్తకాలు కొనుగోలు చేయిస్తున్నాయి. వీటికి లంచ్ బాక్స్, వాటర్బాటిల్ తోడవడంతో నాలుగు నుంచి ఆరు కిలోల బరువవుతోంది. ఈ మోత బాల్యానికి భారం అవుతోంది. దాంతో చిన్నారుల వెన్ను చిన్నవయస్సులోనే వంగిపోతుంది. కాగా అవసరం లేని పుస్తకాలను పక్కన బెట్టి అవసరం ఉన్న పుస్తకాలను వాడుకుంటే మంచిదని నిపుణులు చెబుతున్నారు. అత్యధిక భారం వెన్నెముకపై పడి అది దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇప్పటికే చాలామంది పిల్లలు వంగిన దుస్తున్నారన్న అంశం పలు అధ్యయనాల్లో వెల్లడైంది. చిన్న వయస్సులో వెన్నెముకపై సామర్థ్యాన్ని మించి భారం వేయడంవల్ల అనేక సమస్యలు వస్తాయని, వెన్నెముక, మెడనొప్పులు వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు. అయితే కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో ప్రత్యేకంగా ర్యాక్లు ఏర్పాటు చేసి హోం వర్క్ కోసం ఉపయోగించే పుస్తకాలనే ఇంటికి పంపించే విధంగా ఏర్పాట్లు చేసినా... అవి కొన్ని పాఠశాలలకే పరిమితమయ్యాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాబోయే రోజుల్లో ప్రభుత్వం తీసుకున్న నోబ్యాగ్ డే నిర్ణయాన్ని ప్రైవేట్ పాఠశాలలు ఏ స్థాయిలో అమలు చేస్తాయో వేచి చూడాల్సి ఉంది.

# బద్దిపల్లిలో ఓటర్ నమోదు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుల

**కొత్తపల్లి మండలం జూలై 13నీలగిరి వార్త)**

బద్దిపల్లి గ్రామ పంచాయతీలో సోమవారం నిర్వహించిన ఓటర్ నమోదు కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సింగిరాల వెంకటస్వామి, బీఎల్ఏ మునిగల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవడం, వివరాలను సరిచూసుకోవడం యొక్క ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి అర్హుడూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.



# గౌడ్ లను కించపరిచే వ్యాఖ్యలు చేయడం సరికాదు.

**కొడిమ్యాల నీలగిరి వార్త, జులై 12**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో గౌడ యువజన సంఘం రాష్ట్ర నాయకులు పులి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ నిన్నటి రోజున ఏ ల్ బి నగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి గౌడులను కించపరిచే విధంగా మాట్లాడినదానికి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ గౌడులను కించపరిచే విధంగా, మనోభావాలు దెబ్బ తినే విధంగా వాక్యాలు చేయడం సరికాదన్నారు రాష్ట్రంలో ఏ పార్టీ ముఖ్య నాయకునికైనా ప్రధాన అనుచరులు గౌడ ఉంటారని గుర్తు చేశారు.. గౌడ కులస్తులందరూ ఐక్యమైతే ఇక మీ ఆటలు చెల్లవన్నారు. మరోసారి ఇలాంటివి పునరావృతం అయితే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు..

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్





**కామారెడ్డినీలగిరి వార్త**

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం (National Deworming Day) సందర్భంగా జిల్లాలో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని ప్రతి అర్హత కలిగిన చిన్నారికి చేరేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. సోమవారం కామారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు స్వయంగా అల్బెండాజోల్ మాత్రలు అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు, కిశోరులకు సంవత్సరానికి రెండుసార్లు అల్బెండాజోల్ మాత్ర ఇవ్వడం ద్వారా నులిపురుగుల సమస్యను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. నులిపురుగుల కారణంగా పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం, శారీరక ఎదుగుదల మందగించడం, చదువుపై ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. జిల్లాలో అర్హులైన 2,46,177 మంది ప్రతి చిన్నారులకు , ప్రతి విద్యార్థికి నులిపురుగుల నివారణ మాత్ర అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు తప్పనిసరిగా మాత్ర వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని కోరారు. జూలై 20న నిర్వహించే మాప్-అప్ డే సందర్భంగా మొదటి విడతలో మాత్రలు తీసుకోలేకపోయిన పిల్లలకు తప్పనిసరిగా మాత్రలు అందచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. జె.వెంకటి, ప్రోగామ్ అధికారి డాక్టర్. రోహిత్ కుమార్, కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి, స్థానిక కౌన్సిలర్ అఖిల, జిల్లా విద్యాశాఖాధికారి మల్లికార్జున్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ చందన ప్రియ, ఎంఈఓ ఎల్లయ్య, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు వై. మాధవి, వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారిపైన ఇసుక లారీల పార్కింగ్ పై కలెక్టర్ కు ఫిర్యాదు.

**నీలగిరి వార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామ సర్పంచ్ ఎల్పుల సరిత జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. కాళేశ్వరం--మద్దులపల్లి ప్రధాన రహదారిపై ఇసుక కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా వందలాది ఇసుక లారీలను పార్కింగ్ చేయడంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్పంచ్ వినతిలో పేర్కొన్నారు. ప్రధాన రహదారిపై భారీ లారీలు గంటల తరబడి నిలిపివేయడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని, ప్రమాదాల ముప్పు రోజురోజుకూ పెరుగుతోందని తెలిపారు. ముఖ్యంగా ఆర్టీసీ బస్సులు, పాఠశాల వాహనాలు, అత్యవసర సేవల కోసం వెళ్లే అంబులెన్స్‌లు సైతం సకాలంలో ప్రయాణించలేని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై గతంలో సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ శాశ్వత పరిష్కారం లభించలేదని తెలిపారు. ప్రజల ప్రాణాలు, భద్రత దృష్ట్యా ప్రధాన రహదారిపై ఇసుక లారీల పార్కింగ్‌ను పూర్తిగా నిషేధించి, ప్రత్యామ్నాయ పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను సర్పంచ్ సరిత కోరారు. గ్రామ ప్రజలు, ప్రయాణికుల సౌకర్యార్థం ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# బంగారం వ్యాపారుల భారీ మోసం

## - ఆభరణాల విక్రయాల్లో గోల్ మాల్
## - పోలీసులకు పిర్యాదు చేసిన బాధితుడు

**తాండూరు, జూన్ 13 :**

బంగారం వ్యాపారులు భారీ మోసాలకు పాల్పడుతున్నారని, ఆభరణాల విక్రయాల్లో గోల్ మాల్ జరుగుతుందని బాధితులు తాండూరు పోలీసులకు పిర్యాదు చేశారు. తాండూరు పట్టణంలోని మురుషాద్ దర్గా ప్రాంతానికి చెందిన ఎండి. టిప్పు సుల్తాన్ అనే వ్యక్తి గత మే 26న స్థానిక సరాఫ్ బజార్‌లోని 'జీపీ జువెలర్స్ దుకాణంలో మహిళలకు సంబంధించిన 3 గ్రాముల బంగారు టాప్స్ కొనుగోలు చేశారు. షాప్ యజమాని 24 క్యారెట్ల బంగారానికి ఉన్న ధరను లెక్కగట్టి, మేకింగ్ ఛార్జీలతో కలిపి మొత్తం రూ. 46,050 వసూలు చేశారు. అయితే, ప్రభుత్వ నిబంధనల ప్రకారం జీఎస్టీ బిల్లు ఇవ్వకుండా, దుకాణం పేరు ఉన్న ఒక సాదా కాగితంపై బిల్లు మాత్రం '22 క్యారెట్లు' అని రాసి బాధితుడికి అప్పగించారు. అదే విదంగా తాండూరు పట్టణంలోని మహాలక్ష్మీ జువేల్లర్స్, పవన్ జువెల్లర్స్ దుకాణాల్లో బంగారు కొనుగోలు చేశారు. ఇటీవల సదరు బాధితుడికి అత్యవసరంగా డబ్బులు అవసరం పడటంతో ఆ నగలని అమ్మడానికి వేరే దుకాణానికి వెళ్ళాడు. అక్కడ అది 24 క్యారెట్ల బంగారం కాదని తేలింది. దీంతో అనుమానం వచ్చిన బాధితుడు హైదరాబాద్‌లోని అధికారిక గోల్డ్ టెస్టింగ్ సెంటర్‌లో ఆ నగల నాణ్యతను పరీక్షించారు. అక్కడే బాధితుడికి షాక్ తినే నిజం బయటపడింది. ఆ నగలు కేవలం 20 క్యారెట్ల ప్యూరిటీ మాత్రమే ఉన్నట్లు ల్యాబ్ నివేదిక ఇచ్చింది. ఇలా 24 క్యారెట్ల ధర వసూలు చేసి.. 20 క్యారెట్ల బంగారం ఇచ్చి తనను దారుణంగా మోసం చేశారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మోసంపై గతంలో తాండూరు పట్టణ పోలీసు స్టేషన్ లో మే 5న, అలాగే జూన్ 24న రెండుసార్లు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక పోలీసులు




ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధితుడు ఆరోపించారు. ఖాతాదారులను నమ్మించి, తప్పుడు ప్యూరిటీతో బంగారు నగలు విక్రయించి మోసానికి పాల్పడుతున్న జువెలరీ షాప్ యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వికారాబాద్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తాండూరులో ఇలాంటి నకిలీ బంగారు దందా, ప్యూరిటీ మోసాలు ఎక్కువవుతున్నాయని, ఇప్పటికైనా జిల్లా ఎస్పీ స్పందించి సదరు జువెలరీ షాప్ యజమానిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని బాధితుడు టిప్పు సుల్తాన్ కోరారు.

# కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**తాండూరు, జూన్ 13 :**

కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పంపిణీ చేశారు. సోమవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని రైతువేదికలో మండలానికి చెందిన 67 మంది లబ్ధిదారులకు రూ.67,07,772 విలువ గల కల్యాణలక్ష్మి , షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకాల ప్రయోజనం అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తూ, సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి నిరుపేదకూ పారదర్శకంగా అందించేలా ప్రభుత్వం పాటుపడుతుందన్నారు.
ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు ధారాసింగ్, సర్ నియోజకవర్గ కన్వీనర్ పురుషోత్తం రావు, పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి , మండలాల ప్రజాప్రతినిధులు, సర్పంచ్ లు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# బీజేపీ రాష్ట్ర దళిత పారిశ్రామిక వేత్తల అభివృద్ధి కమిటీ జాయింట్ కన్వీనర్‌గా బేగారి గాలయ్య నియామకం

**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ దళిత యువతలో పారిశ్రామిక రంగంపై అవగాహన పెంపొందించేందుకు కృషి చేస్తానని దళిత పారిశ్రామిక వేత్తల అభివృద్ధి కమిటీ రాష్ట్ర జాయింట్ కన్వీనర్,వికారాబాద్ జిల్లా ఎస్సి మోర్చా అధ్యక్షులు బేగారి గాలయ్య అన్నారు. సోమవారం దళిత పారిశ్రామిక వేత్తల అభివృద్ధి కమిటీ బీజేపీ తెలంగాణ రాష్ట్ర జాయింట్ కన్వీనర్‌గా వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట్ మండలం ఎల్లకొండ గ్రామానికి చెందిన బేగారి గాలయ్య అను నన్ను నియమించిందని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. తనకు ఈ కీలక బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు క్రాంతి కుమార్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కే.ఎస్. రత్నం, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు రాజభూపాల్ గౌడ్, వికారాబాద్ జిల్లా కన్వీనర్ ప్రహ్లాద్ రావు, మండల అధ్యక్షుడు చంద్రకాంత్‌తో పాటు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ దళిత పారిశ్రామిక వేత్తల అభివృద్ధికి కృషి చేస్తానని,ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరవేసేందుకు కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం బీజేపీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.





భారతీయ జనతా ఎస్.సి. మోర్చా తెలంగాణ | BHARATIYA JANATA S.C. MORCHA TELANGANA

Dr. Shyam Prasad Mukherjee Bhavan, Opp: Exhibition Grounds, Nampally, Hyderabad- 500 001.
Office: 040-24653535, 24653311, Fax: 040-24653929 :: www.bjptelangana.org, email: bjptgonline@gmail.com

**PROPOSED S.C. MORCHA STATE COORDINATION COMMITTEE MEMBERS**

| S.No. | Name | District | Post |
|---|---|---|---|
| | **SC Labarthi/PMEGP Coordination Committee** | | |
| 1 | Sri Ravi Thilekar | Golconda | Convenor |
| 2 | Sri Karunakar | Medchal Rural | Joint Convenor |
| 3 | Sri Mallesh | Hyderabad Central | Joint Convenor |
| | **SC Entrepreneurship Development Committee** | | |
| 1 | Sri Bommala Mahender | Golconda | Convenor |
| 2 | Sri Galaiah | Vikarabad | Joint Convenor |
| 3 | Sri Swarnakar | Khammam | Joint Convenor |
| | **Dr. Ambedkar Programme Implementation Committee** | | |
| 1 | Sri Shyam Kumar | Medchal Urban | Convenor |
| 2 | Sri Satyanarayana | Rangareddy (R) | Joint Convenor |
| 3 | Smt. Kavitha | Hyderabad Central | Joint Convenor |
| | **Education Development Committee** | | |
| 1 | Sri Sanjay Kamble | Golconda | Convenor |
| 2 | Sri Hari Prasad | Mahankali Sec'bad | Joint Convenor |
| 3 | Sri Naresh Wagmare | Golconda | Joint Convenor |
| | **SC Intellectual Coordination Committee** | | |
| 1 | Sri Nityanand | Medchal Urban | Convenor |
| 2 | Sri Suryaprakash | Medchal Rural | Joint Convenor |
| 3 | Dr. Amit | Medchal Urban | Joint Convenor |
| | **Protocol Coordination Committee** | | |
| 1 | Sri Prashanth | Rangareddy Rural | Convenor |
| 2 | Sri Persari Srinivas | Rangareddy Rural | Joint Convenor |
| 3 | Sri Vittal | Secunderabad | Joint Convenor |

Contd...2...

# హైదర్ నగర్ డివిజన్ లో అస్తవ్యస్తంగా సర్ కార్యక్రమం:ఎండి ఖలీమ్

**హైదర్ నగర్ నీలగిరి వార్త..**

కాంగ్రెస్ ప్రభుత్వం సర్ కార్యక్రమం ను క్షేత్ర స్థాయిలో నిర్వహించడంలో ఫెయిల్ అయ్యిందని బి ఆర్ ఎస్ పార్టీ హైదర్ నగర్ సీనియర్ నాయకులు మహ్మద్ ఖలీమ్ అన్నారు. మొక్కుబడిగా అప్లికేషన్ ఫామ్ లు ఇచ్చి చేతులు దులిపేసుకుంటున్నారు అని ఆయన అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధి లోని నందమూరి నగర్, హైదర్ నగర్, ప్రశాంత్ నగర్, రామ్ నరేశ్ నగర్, మిత్రా హిల్స్ , సంఘ మిత్ర స్కూల్ బి ఎల్ వో లు కొందరు అంకిత భావం తో పనిచేస్తూ, మరికొందరు బాధ్యత రాహిత్యంగా నిరక్షరాస్యత కలిగిన పేద వర్గాలకి కనీస అవగాహన లేకుండా అప్లికేషన్ ఫామ్ లు చేతిలో పెట్టీ చేతులు దులిపేసుకుంటున్నారు. వారికి రాయడం చదవడం రాదు. ఒక్కో బి ఎల్ వో వద్ద సుమారు గా 500 అప్లికేషన్ ఫామ్ లు మిగిలి ఉన్నాయని సరియైన అవగాహన కల్పించకుండా ప్రభుత్వ అధికారుల పనితీరు వల్ల ఓటు హక్కు కోల్పోతే బాధ్యత ఎవరిది అని హైదర నగర్ ఆల్విన్ కాలనీ డిప్యూటీ కమిష నర్ చాముండేశ్వరి నీ మొహమ్మద్ ఖలీమ్ ప్రశ్నించగా మంగళ వారం రోజు మజీద్ గల్లీ ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమంను నిర్వహి స్తామని బి ఎల్ వో కి అవగాహన కల్పిస్తామని హామీ ఇచ్చారు అని ఆయన తెలిపారు. తన వద్ద ఉన్న కొంతమంది యువకులను సైతం బిఎల్ఓ చేసే పనిని చేసేతందుకు ఆయా ఇండ్లకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఇదే అవగాహన కల్పించిన బి ఎల్ ఓ లు అందరూ ఉండినట్లయితే ఈరోజు చాలామంది హోటల్ దగ్గర చేరినటువంటి 500కు పైచిలుకు సార్ ఫారాలను మిగిలి ఉన్నట్లు తాను గుర్తించి అధికారులను వివరణ ఇవ్వాలని అడిగానని తెలిపారు.



# మోడల పెద్ద ఆంజనేయులు సగర కి ఘనంగా సన్మాన కార్యక్రమం

## విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన సగర సంఘం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

అంజయ్య నగర్ సగర సంఘం అధ్యక్షులు దిండి చెన్నయ్య సగర ఆధ్వర్యంలో నిర్వహించిన గౌరవ సలహాదారులు మోడల పెద్ద ఆంజనేయులు సగర భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధికార ప్రతినిధిగా ఎంపికైన సందర్భంగా జరిగిన సన్మాన కార్యక్రమానికి విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్క సగర సంఘ సభ్యులకు, మహిళా సగర సంఘ సభ్యులకు, యువజన సగర సంఘ సభ్యులకు, పెద్దలకు, మిత్రులకు , శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ అంజయ్య నగర్ సగర సంఘం హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తోంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర కి, అలాగే కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సంఘ అధ్యక్షులు దిండి చెన్నయ్య సగర , ప్రధాన కార్యదర్శి గడ్డపార రవీందర్ సగర , కోశాధికారి మోడల రవికుమార్ సగర, గౌరవ సలహాదారులు మాన్యంకొండ కొండ సగర , మోడల నరసింహ సగర , ఉపాధ్యక్షులు ఎస్. రాజు సగర, గుంటి కృష్ణ సగర , కె. కురుమయ్య , ఏ. రాజు సగర, దిండి



తిరుపతయ్య మరియు కార్యవర్గ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూమీ అందరి ఐక్యత, సహకారం, సంఘం పట్ల ఉన్న అంకితభావం మన సంఘానికి మరింత బలాన్ని చేకూర్చాయి. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన సహకారం అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని అన్నారు.

# మియాపూర్ చౌరస్తాలో బంగారు ఆభరణాలు లాక్కెళ్లిన కేసు ఛేదించిన బాచుపల్లి పోలీసులు..

## నిందితుడు కుక్కల నరేంద్ర అరెస్ట్..
## చోరీకి గురైన బంగారు ఆభరణాల స్వాధీనం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 9వ తేదీన మియాపూర్ ఎక్స్ రోడ్ బస్ స్టాప్ సమీపంలో జరిగిన బంగారు ఆభరణాల లాక్కెళ్లిన కేసును పోలీసులు ఛేదించారు. పోలీసుల వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి, ఒడ్డిరాజు భారతి (63) తన భర్తతో కలిసి హనుమకొండలో బంధువుల కార్యక్రమానికి హాజరై, తిరిగి ఆర్టీసీ బస్సులో మియాపూర్ ఎక్స్ రోడ్‌కు చేరుకున్నారు. అక్కడ నుంచి బాచుపల్లిలోని తమ నివాసానికి వెళ్లేందుకు ఓలా ఆటో కోసం వేచి ఉండగా, రాత్రి సుమారు 8.45 గంటల సమయంలో వెనుక నుంచి కాలినడకన వచ్చిన ఓ వ్యక్తి ఆమె మెడలో ఉన్న సుమారు 33 గ్రాముల మంగళసూత్రం, సుమారు 35 గ్రాముల చంద్రహారంను బలవంతంగా లాక్కొని పరారయ్యాడు. ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు కుక్కల నరేంద్ర (23) స్వగ్రామం కలాపురం బస్తీ, నరసాపురం, పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన నిందితుడిని అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి 25.5 గ్రాముల బంగారు పూసల చైన్ (చంద్రహారం మోడల్), అలాగే 14.7 గ్రాముల బరువున్న రెండు మంగళసూత్రాలు (అర విరిగిన బంగారు గొలుసుతో, రెండు నల్లపూసలు, ఒక ఎర్రపూసతో కూడినవి) స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, తదుపరి చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.



# చలో గాంధీ భవన్ ముట్టడి జయప్రదం చెయ్యండి

## - బి వి హెచ్ పీ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు.

**తాండూరు, జూన్ 13 :**

ఈ నెల 25న చలో గాంధీ భవన్ ముట్టడి కార్యక్రమం జయప్రదం చెయ్యండని బి వి హెచ్ పీ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బి వి హెచ్ పీ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఆదేశాల మేరకు, సోమవారం తాండూర్ లో, దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కావలి నర్సిములు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టో లో, దివ్యాంగులకు ఇచ్చిన హామీలు,ఆసరా పెన్షన్ ల పెంపు, కొత్త పెన్షన్ ల మంజూరు ప్రక్రియ రెండున్నర సంవత్సరాలు దాటిన కూడా రాష్టంలో అమలు చెయ్యకపోవడం పై తీవ్ర విమర్శలు గుప్పించారు. అదేవిదంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 30 లక్షల మంది దివ్యాంగులు దుర్భర జీవితాలు గడుపుతున్నారని, కేవలం ఆసరా పెన్షన్ ల మీదే ఆధారపడి బ్రతికే దివ్యాంగులున్నారు. అర్హులైన పూర్తిగా నడవలేని దివ్యాంగులకు 3 వీలర్ మోటార్ బైక్ లు ఇవ్వడం లేరని, ఇందిరమ్మ ఇళ్లలో 5% శాతం రిజర్వేషన్ అమలు చెయ్యడం లేదని, 2016 దివ్యాంగుల చట్టం 92 సెక్షన్ ను పరిపూర్ణశీగా అమలు చెయ్యడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తున్నాయి. అదేవిదంగా ఖాళీగా వున్న బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చెయ్యడం లేదని, ఈ సమస్యలు పరిష్కరించనందు వలన జులై 25 తేదీ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గాంధీ భవన్ ముట్టడిని వేలాది మంది దివ్యాంగులతో జయప్రదం చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఖలీల్, ఉస్మాన్, చెంద్రయ్య వివిధ దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.



## హయత్నగర్ లెక్చరర్స్ కాలనీలో ఘనంగా శివ కరుణ చీరల షోరూం ప్రారంభం

:లెక్చరర్స్ కాలనీ డివిజన్ లో పుల్లారెడ్డి స్వీట్ హౌస్ వెనుక నూతనంగా ఏర్పాటు చేసిన "శివ కరుణ"చీరల షోరూం ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. నిర్వాహకులు భీముడి కరుణ వెంకట్ రెడ్డి దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి షోరూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా కరుణ మాట్లాడుతూ..మహిళలకు చీరలంటే ఎంతో మక్కువ. వేడుక ఏదైనా సరే, సాంప్రదాయబద్ధంగా కనిపించాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. అటువంటి మహిళల మనోభావాలను, నేటితరం ఫ్యాషన్ ధోరణులను దృష్టిలో ఉంచుకుని "శివ కరుణ" షోరూంను ప్రారంభించాం. మహిళల అభిరుచులకు అనుగుణంగా, అత్యద్భుతమైన డిజైన్లతో ఈ షోరూంను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.మా షో రూమ్ లో పట్టుచీరల నుండి లైట్ వెయిట్ ఫ్యాన్సీ చీరల వరకు అన్ని రకాల చీరలు అందుబాటులో ఉన్నాయన్నారు. పెళ్లిళ్లు, శుభకార్యాల కోసం హెవీ వర్క్ చీరలతో పాటు, ఆఫీస్ వేర్ మరియు డైలీ వేర్ కోసం లేటెస్ట్ ఫ్యాన్సీ కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. తక్కువ ధరలో అత్యుత్తమ నాణ్యతను అందించడమే మా ప్రధాన లక్ష్యం అని,ప్రారంభ ఆఫర్ వెయ్యి రూపాయలకు మూడు చీరలు మూడు రోజుల పాటు ఉంటుందని నిర్వాహకురాలు కరుణ తెలిపారు. ప్రతి సామాన్య మహిళ నుండి సెలబ్రిటీల వరకు అందరికీ నచ్చే విధంగా, సరసమైన ధరలకే వీటిని అందిస్తున్నామని తెలిపారు. కేవలం వ్యాపారమే కాకుండా, కస్టమర్ల నమ్మకాన్ని గెలుచుకోవడమే మా ప్రథమ లక్ష్యం,హయత్ నగర్ పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకురాలు కరుణ వెంకట్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్థానిక ప్రముఖులు మరియు షోరూం సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.






## మాధవరం ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో రచ్చుమర్రి ఏపీ మోడల్ స్కూల్ లో అవేర్నెస్ ప్రోగ్రామ్

**మంత్రాలయం,జూలై 13 నీలగిరి వార్త**

కర్నూల్ జిల్లా పోలీస్ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు సోమవారం రోజున మాధవరం ఎస్సై వై.విజయ్ కుమార్ తన సిబ్బంది తో కలసి రచ్చుమర్రి ఏపీ మోడల్ స్కూల్ లో అవేర్నెస్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ చిన్న పిల్లలపై మరియు మహిళలపై జరిగే నేరాలు, ఈవ్ టీజింగ్ గురించి వాటికి వున్న శిక్షల గురించి, తెలియజేశారు.బాల్య వివాహాలు చేయరాదు.అలా చేస్తే ప్రోహిబిషన్ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ కిందకింద కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడుననీరోడ్డు ప్రమాదాల నివారణ చర్యల గురించి,మైనర్ లు వాహనాలు నడుపరాదని,మద్యం సేవించి వాహనాలు నడపరాదనీ అలా చేస్తే చట్ట ప్రకారం జైలు శిక్ష మరియు జరిమానా విధించబడుననీ,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలనీ ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వనస్థలిపురం లో ఘనంగా శ్రీవల్లి చీరల షోరూం ప్రారంభం

**హయత్ నగర్ నీలగిరి వార్త :**

వనస్థలిపురం డివిజన్ గురుద్వార్రోడులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీవల్లి కలెక్షన్స్ షోరూం ను ఆదివారం ప్రముఖ సీరియల్ నటి,నటులు నిరూపమ్, మంజుల ముఖ్య అతిధులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి నిర్వాహకులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మహిళలకు చీరలంటే ఎంతో మక్కువ. వేడుక ఏదైనా సరే, సాంప్రదాయబద్ధంగా కనిపించాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. అటువంటి మహిళల మనోభావాలను, నేటితరం ఫ్యాషన్ ధోరణులను దృష్టిలో ఉంచుకుని శ్రీవల్లి షోరూంను ప్రారంభించిన యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం నిర్వహకులు మాట్లాడుతూ.. మహిళల అభిరుచులకు అనుగుణంగా, అత్యద్భుతమైన డిజైన్లతో ఈ షోరూంను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.మా షో రూమ్ లో పట్టుచీరల నుండి లైట్ వెయిట్ ఫ్యాన్సీ చీరల వరకు అన్ని రకాల చీరలు అందుబాటులో ఉన్నాయన్నారు. పెళ్లిళ్లు, శుభకార్యాల కోసం హెవీ వర్క్ చీరలతో పాటు, ఆఫీస్ వేర్ మరియు డైలీ వేర్ కోసం లేటెస్ట్ ఫ్యాన్సీ కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. తక్కువ ధరలో అత్యుత్తమ నాణ్యతను అందించడమే మా ప్రధాన లక్ష్యం అని, నిర్వాహకురాలు తెలిపారు. ప్రతి సామాన్య మహిళ నుండి సెలబ్రిటీల వరకు అందరికీ నచ్చే విధంగా, సరసమైన ధరలకే వీటిని అందిస్తున్నామని తెలిపారు. కేవలం వ్యాపారమే కాకుండా, కస్టమర్ల నమ్మకాన్ని గెలుచుకోవడమే మా ప్రథమ లక్ష్యం వనస్థలి పురం పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్థానిక ప్రముఖులు మరియు షోరూం సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియ గడువును పొడిగించండనీ ఎమ్మార్వో రమాదేవి కి వినతి పత్రం అందజేసిన సిపిఐ సమితి నాయకులు

**మంత్రాలయం,జూలై 13 నీలగిరి వార్త**

మంత్రాలయం మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సిపిఐ మంత్రాలయం పట్టణ సమితి కార్యదర్శి, సహాయ కార్యదర్శుల ఎం.రాజు, జి. మణికంఠ,డి.కేశవ్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కె.రమాదేవి కి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ ఎన్నికల కమిషన్ ప్రత్యేకంగా సమగ్రంగా నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర ప్రక్రియను గడువు ఈనెల 14వ తేదీతో ముగియనున్నది.ఈ ప్రక్రియలో చాలామంది బిఎల్ఓలు అధికార రాజకీయ పార్టీ కనుసనల్లో జరుగుతున్నాయని తెలుస్తున్న విషయం చాలా మంది ఓటర్లు జీవించి ఉన్నప్పటికీ ఓటర్లుగా నమోదు కాలేదు.కావున ఈ సమగ్ర ప్రక్రియను ఇంకా 3 నెలలు పొడిగించాలని వినతి రూపంలో తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు జి.నవీన్ కుమార్, బి.రాము తదితరులు పాల్గొన్నారు.




## మంత్రాలయం ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపల్ గా బాధ్యతలు చేపట్టిన కే.శ్రీకాంత్

**మంత్రాలయం జూలై 13 నీలగిరి వార్త**

మంత్రాలయం మండల కేంద్రంలోని రాఘవేంద్రపురం లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా కే.శ్రీకాంత్ బాధ్యతలు స్వీకరించారు. ముందుగా జూనియర్ కళాశాల అధ్యాపకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.ఆయనను రిటైర్డ్ ప్రిన్సిపల్ రమేష్ శాలువా కప్పి పూలు మాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన ప్రిన్సిపాల్ కె.శ్రీకాంత్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యా బోధనకు పాటుపడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల అధ్యాపకులు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, కొణిదల పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ కొవ్వూరులో అభిమానులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఇటీవల ముంబయిలోని ఓ ఆసుపత్రిలో పవన్ కళ్యాణ్ కుడి భుజానికి జరిగిన శస్త్రచికిత్స విజయవంతం కావడంతో, ఆయన త్వరగా క్షేమంగా తిరిగి ప్రజాక్షేత్రంలోకి వచ్చి సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ ఈ ప్రార్థనలు చేపట్టారు.ఈ మేరకు తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులోని సంస్కృత పాఠశాల శివాలయంలో సోమవారం పరమశివునికి ప్రత్యేక అభిషేకం చేశారు. వేములూరు కాపు సమాజ వేదిక ఆధ్వర్యంలో బాదరాల ఉమామహేశ్వరరావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొండపల్లి రత్నసాయి మరియు పలువురు వేములూరు కాపు సమాజ వేదిక సభ్యులు పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ కు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని, ఆయన నిరంతరం ప్రజాసేవలో ఉత్సాహంగా పాల్గొనే శక్తిని ఇవ్వాలని అభిమానులు ప్రార్థించారు.



## జర్నలిస్టుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**అర్హులందరికీ అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని డిమాండ్**

**ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, ఉచిత బీమా అమలు చేయాలని విజ్ఞప్తి**

**నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్‌కు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వినతిపత్రం**

**నీలగిరి వార్త**

జిల్లాలో జర్నలిస్టులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నాగర్‌కర్నూల్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ.. జర్నలిస్టులు ప్రభుత్వం--ప్రజల మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఎండనక, వాననక విధులు నిర్వర్తిస్తూ ప్రజా ప్రయోజనాల కోసం నిరంతరం కృషి చేస్తున్నప్పటికీ, వారి సంక్షేమం విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ఉద్యమ సమయంలోనూ జర్నలిస్టులు ప్రాణాలను సైతం పణంగా పెట్టి పనిచేశారని, ఉద్యమం సందర్భంగా, అనంతరం కూడా పలువురు జర్నలిస్టులు మృతి చెందిన ప్పటికీ వారి కుటుంబాలకు తగిన భరోసా, సంక్షేమం అందలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి జర్నలి స్టులకు అందాల్సిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని పేర్కొన్నారు.ఇటీవల అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభ మైనప్పటికీ అర్హులైన ప్రతి జర్నలిస్టుకు కార్డు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీల్లో ఒకే యూనియన్‌కు మాత్రమే ప్రాతినిధ్యం కల్పించడం వల్ల అనేక మంది జర్నలిస్టులకు అన్యాయం జరుగుతోందని, అన్ని జర్నలిస్టు సంఘాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

**ప్రధాన డిమాండ్లు:**

– అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులను త్వరితగతిన జారీ చేయాలి. – అక్రిడిటేషన్ కమిటీల్లో అన్ని జర్నలిస్టు సంఘాలకు సమాన ప్రాతి నిధ్యం కల్పించాలి. – ప్రభుత్వ ఉద్యో గుల మాదిరిగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు జారీ చేసి, రూ.10 లక్షల ఉచిత ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలి. – ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, గృహాలు వెంటనే మంజూరు చేసి ప్రక్రియను యుద్ధప్రాతిపదికన చేపట్టాలి. – రాత్రి విధులు నిర్వహించే మహిళా జర్నలిస్టులకు కార్యాలయం నుంచి ఇంటి వరకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలి. – రాష్ట్రవ్యాప్తంగా జర్నలి స్టులకు ఉచిత ఆర్టీసీ, మెట్రో పాసులు అమలు చేసి, రైల్వే పాసులను పునరుద్ధరించాలి. – చిన్న పత్రికల జర్నలిస్టులకు ఉమ్మడి జిల్లా పరిధిలోని అన్ని మండల కేంద్రాల్లో అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలి. – మీడియా స్వేచ్ఛను పరిరక్షిస్తూ జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలి.



ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ కృష్ణ, కౌన్సిల్ సభ్యుడు రామచందర్, జిల్లా అధ్యక్షుడు ఏ. పరిపూర్ణం, జిల్లా ప్రధాన కార్యదర్శి పి. వెంకటస్వామి, కోశాధికారి బాదం పరమేశ్వర్, ఉపాధ్యక్షుడు సయ్యద్ షఫీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ నవీన్ హాదేకర్, కమిటీ సభ్యులు కాలూరి శ్రీనివాసులు, మల్లేష్, భాను ప్రకాష్‌తో పాటు జిల్లాలోని పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# బల్దియా లో ప్రజావాణి గ్రీవెన్స్ కార్యక్రమం.

### నగర వాసుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన బల్దియా అదనపు కమిషనర్, వివిధ విభాగాల ఉన్నతాధికారులు.

### వివిధ విభాగాలకు చెందిన 111 ఫిర్యాదుల స్వీకరణ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని జీడబ్ల్యుఎంసి ప్రధాన కార్యాలయ కౌన్సిల్ హాల్ లో జరిగిన కార్యక్రమం లో అదనపు కమిషనర్ జోనా తో పాటు వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు నగర ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అందజేసిన దరఖాస్తులను స్వీకరించి వాటిని ఆయా విభాగాల కు చెందిన అధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా 1. టౌన్ ప్లానింగ్..58 2.ఇంజనీరింగ్.....36 3.రెవిన్యూ........06 4. హెల్త్ శానిటేషన్.....075.నీటి సరఫరా...026.హార్టికల్చర్......02



# నిస్సార భూగర్భ జల వనరుల నిర్వహణ-2.0 పోస్టర్ ఆవిష్కరణ.

### నీటి సంరక్షణ కోసం నిర్వహించిన ప్రతిజ్ఞ కార్యక్రమం లో పాల్గొన్న అధికారులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

భారత కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అటల్ మిషన్ ఫర్ రెజువినేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్ఫర్మేషన్ (అమృత్)నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్ (ఎన్ ఐ యు ఏ) సంస్థలు జల సంరక్షణ లో భాగం గా రూపొందించిన నిస్సార భూగర్భ జల వనరుల నిర్వహణ-2.0 పోస్టర్ ను సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో బల్దియా అదనపు కమిషనర్ జోనా ఇంజనీరింగ్ ఉన్నతాధికారులు సంయుక్తం గా ఆవిష్కరించారు.ఈ సందర్భం గా వివిధ విభాగాల అధికారులతో నీటి సంరక్షణ కోసం ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది. అనంతరం నిర్వహించిన సమావేశం లో అదనపు కమిషనర్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యం లో నీటి సంరక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందని ఇందుకోసం నగరం లో ఇంకుడు గుంతల ఏర్పాటు ను ప్రోత్సహించి భూగర్భ జలాల పెంపు కోసం కృషి చేయడం జరుగుతుందని, బల్దియా పరిధి లో ప్రతి ఇల్లు, సొసైటీలు కార్యాలయాల్లో వర్షపు నీటి సేకరణ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

ఈ కార్యక్రమం లో ఎస్ ఈ రాజ్ కుమార్ ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ టి ఓ రామకృష్ణ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య ఈ ఈ మహేందర్ రవి కుమార్ సంజయ్ కుమార్ సంతోష్ బాబు మాధవి లత డి ఈ లు తదితరులు పాల్గొన్నారు.





# మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలసిన.

### జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను సోమవారం హనుమకొండలోని ఆర్అండ్బీ అతిథి గృహంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు.మంత్రి కొండా సురేఖ కమిషనర్ వెంకన్న కు శుభాకాంక్షలు తెలిపి అనంతరం గ్రేటర్ వరంగల్ నగర అభివృద్ధి, పారిశుద్ధ్యం, హరితహారం, పర్యావరణ పరిరక్షణ, మున్సిపల్ సేవల మెరుగుదలతో పాటు నగరంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.ఈ సందర్భంగామంత్రి కొండా సురేఖ నగర అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు నాణ్యమైన మున్సిపల్ సేవలు అందేలా కృషి చేయాలని కమిషనర్‌కు సూచించారు.



# అమరావతి ఈఎంఎస్ సంస్థను ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి..

### స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను ఇవ్వడం అభినందనీయం..

### అమరావతి ఈఎంఎస్ నిర్వాహకులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు

నీలగిరి వార్త,సూర్యాపేట జిల్లా ప్రతినిధి:

కోదాడ మండలం రెడ్లకుంట గ్రామ శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన అమరావతి ఈఎంఎస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ప్రారంభించారు.వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి ఫ్యాక్టరీని ప్రారంభించిన ఎమ్మెల్యే అనంతరం సంస్థలోని ఉత్పత్తి విభాగాలు,యంత్రాలను పరిశీలించి నిర్వాహకులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ, కోదాడ నియోజకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధికి ఇలాంటి పరిశ్రమలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంత ఆర్థికాభివృద్ధికి కూడా ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి పెట్టుబడులు పెట్టేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందని తెలిపారు.అమరావతి ఈఎంఎస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను ఏర్పాటు చేసిన వై. అనంతరావు, వై. కరాళ్ బోస్, డాక్టర్ స్టాలిన్లను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. పరిశ్రమ మరింత అభివృద్ధి చెంది స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పించాలని ఆకాంక్షించారు. నాణ్యమైన ఉత్పత్తులతో సంస్థ మంచి గుర్తింపు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.సంస్థ నిర్వాహకులు చైర్మన్ వై అనంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ కారల్ బోస్, సీఈఓ డాక్టర్ స్టాలిన్ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేయడమే లక్ష్యంగా పరిశ్రమను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్థానిక యువతకు ప్రాధాన్యతనిస్తూ ఉపాధి అవకాశాలు కల్పించనున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బి. నరసింహారావు, స్టాన్లీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఫర్



ఉమెన్ కార్యదర్శి, కరస్పాండెంట్ కె. కృష్ణారావు, ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, స్థానిక నాయకులు, సంస్థ సిబ్బంది, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడిటెడ్ వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు వంద శాతం ఫీజు రాయితీ అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్‌కు సామాజిక సేవకుడు, కర్నే బాబురావు వినతి

నీలగిరి వార్త

కరీంనగర్, మహబూబాబాద్ జిల్లాల మాదిరిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని అక్రిడిటెడ్ వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు 2026--27 విద్యా సంవత్సరానికి ప్రైవేట్ పాఠశాలలలో వంద శాతం ఫీజు రాయితీ అమలు చేయాలని కోరుతూ సామాజిక సేవకుడు, జర్నలిస్టుల హక్కుల పరిరక్షకుడు కర్నే. బాబురావు సోమవారం జిల్లా కలెక్టర్ అంకిత్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో జిల్లా విద్యాశాఖ అధికారులు అక్రిడిటెడ్ వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు 100 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసి అమలు చేస్తున్నప్పటికీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇప్పటికీ ఆసౌకర్యం అందుబాటులోకి రాకపోవడం విచారకరమని పేర్కొ న్నారు.ప్రజాసమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో, ప్రజలకు,,ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. పెరుగుతున్న విద్యా ఖర్చుల నేపథ్యంలో జర్నలిస్టుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని, వారి పిల్లలకు విద్యలో సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. జిల్లా విద్యా శాఖాధికారి (డీఈఓ) ద్వారా జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలకు వెంటనే ఉత్తర్వులు జారీ చేసి, అక్రిడిటెడ్ వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు 2026--27 విద్యా సంవత్సరానికి 100 శాతం ఫీజు రాయితీ అమలు చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య



బీమా, టీఎస్ఆర్టీసీ ఉచిత లేదా రాయితీ బస్సు ప్రయాణం, రైల్వే ప్రయాణ రాయితీలు, ఇందిరమ్మ ఇల్లు తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రత్యేక ప్రాధాన్యం కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ఇతర జిల్లాలలో అమల వుతున్న జర్నలిస్టుల సంక్షేమ చర్యలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కూడా అమలు చేయాలని, ఈ విషయంపై జిల్లా యంత్రాంగం సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని బాబురావు కోరారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ హెల్ప్ డిస్క్ కార్యక్రమాన్ని పరిశీలించిన మాజీ ఎంపీపీ బి.రాణిబాయి రామారావు.

నీలగిరి వార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపురం మండలంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) హెల్ప్ డిస్క్ కార్యక్రమాన్ని AERO, మాజీ ఎంపీపీ బి.రాణి శ్రీబాయి రామారావు సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. మండలం లోని కుదురుపల్లి, ఏడపల్లి, మహాదేవపూర్, బ్రాహ్మణ పల్లి, బొమ్మాపూర్, ఎలికేశ్వరం, బెగులూరు, సూరారం రాపల్లి కోట, యాన్క పల్లి, అంబట్ పల్లి, పెద్దంపేట గ్రామాల్లో " సర్ " ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ, ఓటరు నమోదు ప్రక్రియను బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి పారదర్శకంగా, నిష్పాక్షికంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితమైన వివరాలను నమోదు చేయాలని అధికారులను కోరారు.ప్రజలు కూడా బీఎల్ఓలు అందజేసే ఎన్యుమరేషన్ ఫారమ్‌లను సక్రమంగా పూర్తి చేసి సమర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్న ఆయన, ప్రతి అర్హులైన పౌరుడు ఓటరుగా నమోదు కావడం సామాజిక బాధ్యత అని అన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలని



కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బందెల సత్యమ్మ, సర్పంచ్ లు సమ్మిరెడ్డి, నీలరాణి, చంద్రశేఖర్ రెడ్డి, రాజయ్య, ధర్మకర్తలు అశోక్, పద్మ, బీ ఎల్ ఏ లు ఉస్మాన్ ఖాన్, రవిచంద్ర, సంతోష్, ఆమెర్ ఖాన్, బేగ్, నయుమోద్దీన్, బుర్రి శివరాజు, భాస్కర్ రెడ్డి, గంగయ్య, వేంకటేశ్వర్లు, రమేష్ రెడ్డి, బాలపోచం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నులి పురుగు నివారణకు మందులు పంపిణీ.

నీలగిరి వార్త

నులి పురుగు నివారణకు జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం కమాన్ పూర్ మండలంలోని గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాఠశాల లో మందులను గుండారం సర్పంచ్ జంగిలి పోచారం చేతులమీదుగా వేయడం జరిగింది. పెరుగుదలలో ఉన్నవారు ఈ నులి వేసుకోవాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కాశీమల్ల సుధాకర్, హెడ్మాస్టర్ రమణారెడ్డి, ఆశ వర్కర్లు దండే లావణ్య, మాచర్ల శారద, తదితరులు పాల్గొన్నారు.



# మణుగూరు ప్రధాన రహదారిపై భారీ గుంతలు వెంటనే పూడ్చాలి

## జిల్లా కలెక్టర్‌కు మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ వినతి

నీలగిరి వార్త

మణుగూరు పట్టణ ప్రధాన రహదారిపై ఏర్పడిన భారీ గుంతలను అత్యవసరంగా పూడ్చడంతో పాటు శాశ్వతంగా నాణ్యమైన బీటీ (BT) రహదారి నిర్మాణం చేపట్టాలని మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ జిల్లా సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మణుగూరు ప్రధాన రహదారిలో సురక్ష బస్ స్టాండ్ సమీపంలోని గిరిజన స్టోర్ ఎదురుగా, అంబేద్కర్ సెంటర్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం సమీపంలో, అశోక్‌నగర్ పెట్రోల్ బంక్ ముందు రహ దారి పూర్తిగా దెబ్బతిని భారీ గుంతలు ఏర్పడ్డాయని తెలిపారు. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా గుంతల్లో నీరు నిల్వ ఉండటంతో వాటి లోతు కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రహదారి పట్టణంలో అత్యం త రద్దీగా ఉండే ప్రధాన మార్గమని, ప్రతిరోజూ వేలాది మంది ప్రజలు, విద్యా ర్థులు, ఉద్యోగులు, సింగరేణి కార్మికులు, అత్యవసర సేవల వాహనాలు, ఆర్టీసీ బస్సులు, లారీలు, ఇతర భారీ వాహనా లు ఈ మార్గంలో ప్రయాణిస్తున్నాయని తెలిపారు. గుంతల కారణంగా ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి పడిపోవ డం, ఆటోలు, కార్లు ఇతర వాహనాలు ప్రమాదాలకు గురవడం తరచుగా జరుగు తోందన్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాదాల తీవ్రత మరింత పెరుగుతోంద ని పేర్కొన్నారు. ఇప్పటికే పలువురు గాయపడగా, భవిష్యత్తులో ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉన్నందున సంబం ధిత అధికారులు వెంటనే స్పందించాలని ఆమె కోరారు. భారీ గుంతలను అత్యవ సరంగా పూడ్చి వేయడంతో పాటు శాశ్వత పరిష్కారంగా నాణ్యమైన బీటీ రహదారి నిర్మించాలని, మరమ్మతులు పూర్తయ్యే వరకు హెచ్చరిక బోర్డులు, బ్యారికేడ్లు, రిఫ్లెక్టర్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో వెంటనే పరిశీలించి నివేదిక సమర్పించే లా ఆదేశాలు జారీ చేయాలని, ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా ఈ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్‌ను దుర్గ కోరారు.



# ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా "ట్రినిటీ ఐడియా పిచ్ అరేనా"

నీలగిరి వార్త



పట్టణంలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ ఆధ్వర్యంలో "ట్రినిటీ ఐడియా పిచ్ అరేనా" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టాన్లీ, పల్లవి, మల్లారెడ్డి యూనివర్సిటీ, జ్యోతిష్మతి, ఐఐటిసి తదితర ప్రముఖ విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొని సుమారు 100 వినూత్న ప్రాజెక్ట్ ప్రతిపా దనలు సమర్పించా రు. సమాజానికి ఉప యోగప డే నూతన ఆవిష్కరణలు, సాంకే తిక పరిష్కారాలను విద్యార్థులు ప్రదర్శి ంచగా, నిపుణులైన జడ్జీలు పారదర్శకంగా వాటిని పరిశీలించి మూల్యాంకనం చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన మూడు బృం దాల కు నగదు బహుమతులు, మెమెం టోలు అందజేసి ఘనంగా సత్కరించారు. అ లాగే మెరిట్ జాబితాలో ఎంపికైన వినూత్న ఆలోచనలను భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎం ఎస్ ఎంఈ ఐడియా హాకతోన్ 6.0కు సిఫారసు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డా. అశోక్ కుమార్ వూట్ల మాట్లాడుతూ, తమ కళాశాల వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ దాసరి మమతారెడ్డి ఆధ్వర్యంలో ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలకు ఇటీవలే భారత ప్రభుత్వ ఎం ఎస్ ఎంఈ శాఖ ద్వారా ఇంక్యుబేషన్ సెంటర్ మంజూరైందన్నారు. విద్యార్థు ల్లో ఆవిష్కరణలు, స్టార్టప్ సంస్కృతిని ప్రోత్సహించేందు కు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఆవిష్కరణలకు ట్రినిటీ ఇంక్యుబేషన్ సెంటర్ ద్వారా భారత ప్రభుత్వ సహకారంతో రూ.15 లక్షల వరకు గ్రాంట్ పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా. మణి గణేష్, ఆర్ అండ్ డి కోఆర్డినేటర్ శ్రీ అశోక్ ప్రభాకర్, జడ్జిలుగా డా. కౌండిన్య, డా. సమ్మ య్య , డాక్టర్ రామ్మోహన్, విద్యాసాగర్ సుప్రియ, భాష, మరియు విభాగ అధిపతులు పాల్గొని విద్యార్థులకు విలువై న సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాప కులు, వివిధ కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# కల్లెపల్లి బాబుకు సీఎం సహాయ నిధి నుంచి రూ.2 లక్షల ఎల్ఓసీ అందజేత

నీలగిరి వార్త

బద్దిపల్లి గ్రామానికి చెందిన కల్లెపల్లి బాబు అనారోగ్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.2 లక్షల ఎల్ఓసీని స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చొరవతో మంజూరు చేయించారు. ఈ ఎల్ఓసీ కాపీని స్థానిక సర్పంచ్ తాండ్ర శ్రీనివాస్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఉప్పు రాజశేఖర్, బీఆర్ఎస్ నాయకులు రాజిరెడ్డి, మనోజ్, శ్రీధర్, రవి, సత్తయ్య, కనుకరెడ్డి, మల్లారెడ్డి, నారాయణ, సతీష్, ప్రశాంత్ తదితరుల సమక్షంలో బాధిత కుటుంబానికి అందజేశారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రభుత్వ శాఖల్లో ఖాళీ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి: సీపీఎం

## జూలై 15న హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపు

నీలగిరి వార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించే సీపీఎం మహాధర్నాను విజయవంతం చేయాలని సీపీఎం తాండూరు మండల కార్యదర్శి దాగం రాజారాం పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం తాండూరు మండల కేంద్రంలోని భగత్‌సింగ్ భవన్‌లో మహాధర్నా కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచంలోనే అత్యధిక యువశక్తి ఉన్న దేశంగా భారత్ ఉన్నప్పటికీ యువతకు తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. నిరుద్యోగం రోజురోజుకూ పెరుగుతుండగా ప్రభుత్వాలు మాత్రం యువత ఆశలతో రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వ శాఖల్లో లక్షలాది పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ నియామకాలు చేపట్టడం లేదని, ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరుస్తూ ప్రైవేటీకరణకు ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. అలాగే తెలంగాణలో కూడా ఉద్యోగాల భర్తీపై ఇచ్చిన హామీలు అమలు కాలేదని, నోటిఫికేషన్లు ఆలస్యమవడంతో నిరుద్యోగులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీని అమలు చేయాలని, కేంద్ర శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని, పోలీస్ శాఖలో ఖాళీలను భర్తీ చేయాలని, డీఎస్సీ, గ్రూప్స్, జేఎల్, డీఎల్ తదితర అన్ని శాఖల్లో నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ అమలు, రాజీవ్ యువ వికాస్ పథకం అమలు, బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ వంటి డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో కెవీపీఎస్ తాండూరు మండల కార్యదర్శి దుర్గం నాన్నయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు వేల్పుల శంకర్, డీవైఎఫ్ఐ మండల అధ్యక్షుడు బొల్లం రాజేశం, మొగిలి,




# రైలు పట్టాలపై గుర్తుతెలియని మృతదేహం లభ్యం..

నీలగిరి వార్త.

సోమవారం తేదీ 13-07 ఉదయం ఒక గుర్తు తెలియని వృద్ధుడు వయసు సుమారు 60-65 సంవత్సరాలు. బిసుగిరిషరీఫ్- జమ్మికుంట రైల్వే స్టేషన్ల మధ్య దిగువ లైన్లో వెళ్లే ఏపీ సంపర్క్ క్రాంతి ఎక్స్ ప్రెస్ క్రింద పడి ఆత్మ హత్య చేసుకున్నట్లు అనుమానం వ్యక్తం అవుతుంది. మృతుడు లేత పింక్ కలర్ టీ షర్ట్, నలుపు రంగు నెక్కర్ దానిపై తెలుపు గీతల డిజైన్ గలది ధరించి ఉన్నాడు మృతుని వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు గాని వస్తువులు గాని లేవని మృతదేహాన్ని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ లో భద్రపర్చినట్లు .ఈ కేసును రామగుండం ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జీ తిరుపతి, విచారణ చేస్తున్నట్టు తెలిపారు. మృతుని గురించి ఏమైనా వివరాలు తెలిసినచో ఫోన్ నెంబర్ 9949304574, 8712658604 కి సమాచారం ఇవ్వాలని జీ తిరుపతి, పత్రిక సమావేశంలో తెలిపారు..



# సర్ ఓటర్ పై బిఎల్ఓ లతో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే:

నీలగిరి వార్త

రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలో సర్ ఓటర్పై (బిఎల్ఓ) లతో మాజీ శాసనసభ్యులు సుంకే రవి శంకర్ మాట్లాడారు.ఈ సందర్భంగా రవి శంకర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ పైన ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని టైం లేనందున ప్రజలకు ఇప్పుడిప్పుడే దీనిపై అవగాహన వస్తున్నందున మరికొంత సమయం పొడిగించాలని గ్రామంలో ఏదైనా ఓటర్ల వివరాలు ఇతర ఇబ్బందులు ఉంటే మా పార్టీ తరపున మేము నియమించుకున్న బిఎల్ఏ మరియు బిఎల్ ఓ వాళ్లను సమన్వయం చేసుకొని ఏ ఒక్క ప్రజల ఓటు కూడా పోకుండా తొందరగా ఆన్లైన్ పూర్తి చేయాలని గ్రామ కార్యదర్శి కి బిఎల్ఓ లకు సూచించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నులిపురుగుల నివారణ కై ఆల్బెండజోల్ మాత్రాల పంపిణీ

నీలగిరి వార్త

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఈరోజు నిర్వహిస్తున్న "జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవశీ"కార్యక్రమాన్నీ పురస్కరించుకొని ఈరోజు మాక్లూర్ మండలంలోని దాస్ నగర్ వద్ద గల మహాత్మ జ్యోతిబాపూలే హైస్కూల్ నందు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ ని అడిషనల్ కలెక్టర్ శ్రీ భుజంగరావు గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఒకటి నుండి 19 సంవత్సరాలలోపు విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ మాత్రలు జులై 13 వ తేదీ ఈ రోజున జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అందజేయడం జరుగుతుంది అని అన్నారు. విద్యార్థుల శారీరక మానసిక ఎదుగుదలకు ఆల్బెండజోల్ మాత్రలు ఉపయోగపడుతుందనీ అన్నారు. ప్రధానంగా ఏ లిక పాములు కొంకిపురుగులు, నులిపురుగులు, వల్ల విద్యార్థులలో రక్తహీనత, అలసట, కడుపులో నొప్పి, డయేరియా, డీసెంట్రీ, లక్షణాలు కనిపిస్తాయని అన్నారు. కాబట్టి ఒకటి నుండి 19 సంవత్సరాల వయసు విద్యార్థులందరూ ఆల్బెండజోల్ మాత్రను బాగా నమిలి చప్పరించాలన్నారు. భోజనానికి ముందు మల విసర్జన తర్వాత చేతులు శుభ్రత పాటించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోష కాహారము, వ్యక్తిగత పరిశుభ్రత,వివిధ అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ గారు మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన మొత్తం ఒకటి నుండి తీసుకోవాలన్నారు. ఈరోజు ఆల్బన్ డాజోల్ మాత్రలు తీసుకొని వారు జూలై 20వ తేదీ రోజు తప్పకుండా తీసుకో వాలన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ అశోక్, రీజనల్ కోఆర్డినేటర్ సత్య నాథ రెడ్డి, డీఈవో అశోక్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సికందర్ నాయక్, ప్రిన్సిపాల్ స్వప్న ,ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శిఖర, డాక్టర్ నవ్య, , వైద్యాధికారులు డాక్టర్, రాజశ్రీ ,డాక్టర్ అజ్మల్, డాక్టర్ అరవింద్, డిప్యూటీ డెమో దుర్గారావు,డి హెచ్ ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, డి ఈ ఐ సి మేనేజర్ సచిన్, సి హెచ్ ఓ గిరిబాబు, ఆర్ బి ఎస్ కే సిబ్బంది, పర్యవేక్షణ అధికారులు కిషన్ ,ప్రమీల ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పాఠశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

# కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ అంకిత్

నీలగిరి వార్త

సింగరేణి భరోసా యాత్రలో పాల్గొనేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు విచ్చేసిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ఇల్లందు క్రాస్‌రోడ్‌లోని సింగరేణి గెస్ట్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ అంకిత్ మంత్రి కిషన్ రెడ్డికి పచ్చని మొక్కను అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సింగరేణి భరోసా యాత్రలో భాగంగా నిర్వహించనున్న కార్యక్రమాలు, జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై స్వల్పంగా చర్చిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగానికి చెందిన సంబంధిత అధికారులు, సింగరేణి సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# మొగుళ్ళపల్లి దక్కిన అరుదైన గౌరవం.

## గిన్నిస్ బుక్ వరల్డ్ రివార్డ్ లో గోల్డ్ మెడల్ సాధించిన రిత్విక్ తేజాతో పాటు మరో ముగ్గురు చిన్నారులను అభినందించి క్యాష్ రివార్డ్ ను అందజేసిన మంత్రి కొండా సురేఖ.

నీలగిరి వార్త:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి అరుదైన గౌరవం దక్కింది. అతి చిన్న వయసులోనే మార్షల్ ఆర్ట్స్ రంగంలో తెలుగు రాష్ట్రాల కీర్తిని, భారతదేశ ప్రతిష్టతను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లి, గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్ లోకి ప్రవేశించి..గోల్డ్ మెడల్ సాధించి..పలువురి ప్రముఖులచే అవార్డుతో పాటు ప్రశంస పత్రాన్ని అందుకున్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి కేంద్రానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ మూగ రాజ్ కుమార్ తనయుడు మూగ రిత్విక్ తేజాను, మరియు వరల్డ్ రికార్డ్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మరో ముగ్గురి చిన్నారులను తెలంగాణ రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అభినందించారు. కంప్యూటర్ యుగంలో విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణిస్తున్న అతి చిన్న వయసు పిల్లలను చూసి మంత్రి సురేఖ సంబరపడ్డారు. అదేవిధంగా చిన్నారులు మారుమూల ప్రాంతం నుండి అంతర్జాతీయ స్థాయికి వెళ్లడం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా నలుగురి చిన్నారులకు క్యాష్ రివార్డ్ అందజేశారు. అలాగే అటు చదువులో ఇటు మార్షల్స్ రంగంలో తనదైన ముద్ర వేసేలా ప్రోత్సహిస్తున్న రిత్విక్ తేజా తండ్రి, ఏఆర్ కానిస్టేబుల్ రాజకుమార్ ను మంత్రి సురేఖ, బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ లు అభినందించారు. అనంతరం మంత్రి చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడారు. పిల్లల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని, వారు అన్ని రంగాల్లో రాణించే విధంగా దృష్టి సారించాలని, నేటి విద్యార్థుల భవిష్యత్తే..రేపటి తెలంగాణ అభివృద్ధికి పునాదులు కావాలని, ఆ విధంగా తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు.





# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన: సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

నీలగిరి వార్త

రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యాలయంలో ఉద్యోగులు, సిబ్బందికి ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బీపీ పరీక్షలు చేయించుకున్నారు. సెర్ప్, ఎరిక్సన్ టీపీఏ బీమా సంస్థ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో యశోద హాస్పిటల్స్ మలక్ పేట్ హైదరాబాద్, శరత్ మాక్సీ విజన్, కరీంనగర్ వారి సహకారంతో ఉచిత సమగ్ర వైద్య శిబిరం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఉద్యోగులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. జనరల్ ఫిజీషియన్, గుండె, స్త్రీ, నేత్ర వైద్య నిపుణులు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నారు కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి లక్ష్మీనారాయణ, డీపీఓ జయశీల తదితరులు పాల్గొన్నారు.









# ఆర్జీ3 ఓసీ1 సైట్ ఆఫీసు వద్ద ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా గేట్ మీటింగ్

-కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ నిరంతర కృషి.

-ఆర్జీ3 ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి

నీలగిరి వార్త.

సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ఆర్జీ3 ఓసీ1 సైట్ ఆఫీసు వద్ద గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్జీ3 ఉ అడ్రియాలా ప్రాజెక్ట్స్ ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి సంస్థకు కేంద్ర ప్రభుత్వం నుండి తాడిచర్ల–2 బ్లాక్ కేటాయింపు, తిరిగి కార్పొరేట్ మెడికల్ బోర్డు ఏర్పాటు, సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల మారుపేర్ల సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు వంటి కీలక అంశాలను సాధించామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో గుర్తింపు పొందిన యూనియన్ అధికారంలో ఉన్నప్పటికీ మారుపేరు సమస్యను పట్టించుకోలేదని, సింగరేణిలో అవినీతికి తావు లేకుండా ఉండేందుకు మెడికల్ బోర్డుపై వచ్చిన ఫిర్యాదులపై అన్ని యూనియన్ల అభ్యర్థన మేరకు సమగ్ర విచారణ జరిపి ఆలస్యం జరిగిందని వివరించారు. సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, మినిమం వేజెస్ బోర్డు అడ్వైజరీ కమిటీ చైర్మన్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహకారంతో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఏకైక యూనియన్ ఐఎన్టీయూసీ అని స్పష్టం చేశారు. ఆర్జీ3లో ఐఎన్టీయూసీ గెలిచిన తర్వాత రోడ్లు, డ్రైనేజీలు, వర్క్ షాప్ షెడ్లు, రెస్ట్ హాల్స్, డిస్ట్రిబ్యూషన్ షెడ్స్, క్యాంటీన్లు, మహిళా కార్మికుల సౌకర్యాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పనులు చేయిస్తున్నామని పేర్కొన్నారు. గతంలోలా కాకుండా డీయంఎఫ్టీ ఉ సీఎస్సార్ నిధులతో కార్మిక క్షేత్రమైన గోదావరిఖని అభివృద్ధితో పాటు కోల్ కారిడార్ రోడ్డును ఫోర్ లైన్ గా విస్తరిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, పిట్ సెక్రటరీ తోకల ప్రవీణ్ రెడ్డి ఏరియా కోశాధికారి కొలి పాక సారయ్య, నాయకులు సర్వన్ నాయక్, యం.ప్రభాకరరెడ్డి, సయ్యద్ సలీం, నరేష్ కుమార్, రవికుమార్, నాగరాజు, రాంచందర్ రావు, డీజే రమేష్ రావు, లక్ష్మణ చారి, అజ్మీర కృష్ణ తదితర కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.



# యూనిఫామ్ కుట్టు పనిని వేగవంతం చేయాలి.

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నీలగిరి వార్త

జిల్లాలోని సంక్షేమ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలను అందజేయడానికి కుట్టుపని ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో యూనిఫాంల తయారీ, ప్రగతిపై ఎస్సీ, బీసీ, గిరిజన మరియు మైనారిటీ సంక్షేమ అధికారులు, విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు యూనిఫాంలు సకాలంలో అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో కుట్టుపని పురోగతిని ప్రతిరోజు సమీక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల యూనిఫాంల పంపిణీలో ఎలాంటి జాప్యం జరగకూడదని, నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. వివిధ సంక్షేమ శాఖల అధికారులు మరియు స్వయం సహాయక, మెప్మా సంఘాలు సమన్వయంతో ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.?ఈ కార్యక్రమంలో స్థానిక అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, డిఆర్డీఓ బాలకృష్ణ, మున్సిపల్ కమీషనర్ ఉదయ్ కుమార్, బిసి సంక్షేమ అధికారి ఇందిరా, ఎస్సీ అభివృద్ధి అధికారి సుకీర్తి జై భీం, మైనారిటీ సంక్షేమ అధికారి నాగ సాగర్, మైనారిటీ సంక్షేమ అధికారి కుమార స్వామి, సంక్షేమ మరియు మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలల జిల్లా కో-ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు కూలీల మృతికి కారణమైన హైర్ బస్సు డ్రైవర్ తొలగింపు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అనుపురం సమీపంలో ముగ్గురు కూలీల ప్రాణాలు తీసిన ఘోర రోడ్డు ప్రమాద ఘటనలో బాధ్యుడైన హైర్ బస్సు డ్రైవర్‌పై ఆర్టీసీ అధికారులు కఠిన చర్యలు తీసుకున్నారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్ ఎం. నరన్ (బ్యాడ్జ్ నెం. 52247) ను తక్షణమే విధుల నుంచి తొలగిస్తూ సిరిసిల్ల డిపో మేనేజర్ ప్రకాష్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. అనుపురం సమీపంలో రోడ్డుపై వెళ్తున్న కూలీలను ఆర్టీసీ హైర్ బస్సు బలంగా ఢీకొట్టడంతో ముగ్గురు కూలీలు అక్కడికక్కడే దుర్మరణం పాలవగా, మరికొందరు తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ఈ ఘోర దుర్ఘటనపై టీజీఎస్ఆర్టీసీ యంత్రాంగం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. ప్రమాదం జరిగిన వెంటనే సిరిసిల్ల డిపో అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ప్రాథమిక విచారణలో డ్రైవర్ నిర్లక్ష్యం స్పష్టంగా రుజువు కావడంతో, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డ్రైవర్ నరన్‌ను విధుల్లోంచి తొలగిస్తూ డిపో మేనేజర్ నిర్ణయం తీసుకున్నారు. ప్రయాణికులు, ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లేలా నిర్లక్ష్యంగా వ్యవహరించే డ్రైవర్ల పట్ల ఎంతటి కఠిన చర్యలకైనా వెనుకాడబోమని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై గంగాధర పోలీస్ స్టేషన్‌లో మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఫిర్యాదు

నీలగిరి వార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులపై, బీఆర్ఎస్ నాయకులపై చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంగా ఉండటమే కాకుండా ప్రజలను రెచ్చగొట్టేలా, ఆత్మహత్యలకు ప్రేరేపించేలా ఉన్నాయని ఆరోపిస్తూ చొప్పదండి నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ సోమవారం కరీంనగర్ జిల్లా గంగాధర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 11న జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, కన్నెపల్లి పంపుల ద్వారా నీటిని విడుదల చేయబోమని పేర్కొనడమే కాకుండా, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు రైతుల పొలాల్లో రక్తం చల్లితే పంటలు పండుతాయంటూ వ్యాఖ్యానించడం అత్యంత దుర్మార్గమని విమర్శించారు. అలాగే నీళ్లు అడిగేవారు కన్నెపల్లి వద్ద బండ కట్టుకుని దూకాలని అన్నట్లుగా మాట్లాడటం ముఖ్యమంత్రి స్థాయికి ఏమాత్రం తగదని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు ప్రజలను రెచ్చగొట్టేలా, ఆత్మహత్యలకు ప్రేరేపించేలా ఉన్నందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరినట్లు తెలిపారు. తెలంగాణ రైతాంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం వివక్ష చూపుతోందని, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీరు విడుదల చేసే అవకాశం ఉన్నప్పటికీ కావాలనే నీటిని నిలిపివేస్తోందని ఆరోపించారు. రైతుల కోసం అవసరమైతే తమ రక్తాన్ని సైతం ఇవ్వడానికి బీఆర్ఎస్ నాయకులు సిద్ధంగా ఉన్నారని, తెలంగాణ రైతాంగాన్ని కాపాడేందుకు చివరి వరకు పోరాడతామని సుంకే రవిశంకర్ స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి వెంటనే సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పోలీస్ కమిషనర్ రేట్ కు పేరు తేవడం హర్షణీయం.

## సిపి .అంబర్ కిషోర్ ఝు.

నీలగిరి వార్త.

రామగుండం కమిషనరేట్ కు పేరు తేవడం హర్షనీయమని కమిషనర్ అంబర్ కిషోర్ ఝు అన్నారు. కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ లో పనిచేసే కూరపాటి శ్రీలత ఇటీవల మల్కాజగిరి పరిధిలో జరిగిన తెలంగాణ పోలీస్ మీట్ స్పోర్ట్స్ లో కూరపాటి శ్రీలత మూడు పతకాలను సాధించారు. దీంతో ఆమెను రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సిపి కిషోర్ అంబర్ ఝు, అడ్మిన్ సిపి కే శ్రీనివాస్, ఏఆర్ ఏసీపి ప్రతాప్, గోదావరిఖని ఏసీపి మడత రమేష్ సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గతంలో హర్యానా రాష్ట్రంలో జరిగిన నేషనల్ పోటీల్లో పతకాలు సాధించడం జరిగిందని. మళ్లీ ఇటువంటి పతకాలను సాధించి కాలేశ్వరం జోన్కు పేరు తేవడం హర్షనీయమని అన్నారు. శ్రీలత రామగుండం కమిషనర్ రేట్ లో ఉండడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పథకాలను సాధించాలి అని సిపి అన్నారు.




# ప్రజలు ఎటువంటి అపోహాలకు గురికావద్దు డిప్యూటీ కమిషనర్

నీలగిరి వార్త

మేడ్చల్ జిల్లా రాంపల్లి వద్ద ఉన్న ప్రస్తుత డంపింగ్ యార్డ్‌లో ఉన్న స్థలంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రోజువారీ సేకరించే ఘన వ్యర్థాలను అదే రోజున శాస్త్రీయ పద్ధతిలో స్వీకరించి, మూసివేసిన వాహనాల ద్వారా సంబంధిత ప్రాసెసింగ్ కేంద్రాలకు తరలించే విధంగా ఎస్ సి టి పి ఏర్పాటు చేయుటకు స్థలాన్ని గుర్తించడం జరిగింది అని ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణి తెలియజేశారు ఈ నేపథ్యంలో, రాంపల్లి వద్ద జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ మాదిరిగా కొత్త డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తున్నారనే ప్రచారం పూర్తిగా అవాస్తమని . కొందరు వ్యక్తులు ప్రజలను ఉద్దేశపూర్వకంగా తప్పుదోవ పట్టించేలా తప్పుడు ప్రచారం చేస్తున్నారు సర్వే నెం. 226లో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని ఈ ప్రజాప్రయోజన ప్రాజెక్టు కోసం కేటాయించాలని మాత్రమే సంబంధిత అధికారులను కోరడం జరిగింది. ఇతర కుల సంఘాలకు కేటాయించిన లేదా కేటాయింపు ప్రతిపాదనలో ఉన్న భూములను ఎట్టి పరిస్థితుల్లోనూ కోరడం గానీ, స్వాధీనం చేసుకోవడం గానీ జరగలేదు. ఈ విషయంలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అసత్యం అందువల్ల ప్రజలు ఎటువంటి అపోహాలకు గురికాకుండా, సామాజిక మాధ్యమాలు లేదా ఇతర మార్గాల ద్వారా వ్యాపిస్తున్న అసత్య ప్రచారాలను నమ్మకుండా, ఎంఎంసీ విడుదల చేసే అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని విజ్ఞప్తి చేశారు

# 42 ఏళ్ల తర్వాత ఎలగందుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

## రేకుర్తిలో ఎస్ఎస్‌సీ 1984 బ్యాచ్ అపూర్వ సమ్మేళనం

కొత్తపల్లి మండలం జూలై 13నీలగిరి వార్త

ఎలగందుల గ్రామానికి చెందిన 1983--84 విద్యా సంవత్సరపు పదో తరగతి (ఎస్-ఎస్‌సీ) బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం రేకుర్తిలోని ల్యాంప్స్ ఫామ్ హౌస్ లో ఘనంగా జరిగింది. పాఠశాల విడిచి 42 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ ఆత్మీయ కలయికలో మిత్రులంతా ఒకే వేదికపై చేరి బాల్యస్మృతులను నెమరువేసుకున్నారు. పాఠశాల రోజుల్లో జరిగిన మధుర సంఘటనలు, స్నేహితులతో గడిపిన అనుభవాలను గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. ?ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, గతంలో 2010లో తొలి సమ్మేళనం నిర్వహించి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించినట్లు గుర్తుచేశారు. అప్పట్లో పాఠశాల గ్రంథాలయానికి అవసరమైన పుస్తకాలను అందజేసి, పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించామన్నారు. మళ్లీ 16 ఏళ్ల అనంతరం రెండోసారి కలుసుకోవడం పాత స్నేహాలను మరింత బలపరిచిందని ఆనందం వ్యక్తం చేశారు. ఇటువంటి కలయికలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని, ఇకపై ప్రతి ఏటా ఇలాంటి సమావేశాలు నిర్వహించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు, పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని నిర్ణయించినట్లు తెలిపారు. పాల్గొన్నవారు ఈ కార్యక్రమంలో తమకు విద్యాబోధ చేసిన రాచమల్ల వెంకటయ్య టీచర్, కొండలరావు టీచర్, నారాయణరెడ్డి టీచర్ సేవలను పూర్వ విద్యార్థులు ప్రత్యేకంగా స్మరించుకున్నారు. గురువుల ఆశీస్సులతో తమ జీవితాల్లో సాధించిన విజయాలను గుర్తుచేసుకుంటూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్రక్రమంలో బోనాల కిషన్ ఏఎస్పి, మామిడి రమేష్ ఎన్టిపిఏ, కోటేశ్వర్ లేబర్ ఆఫీసర్, జి శ్రీనివాస్, డి ఏ ఓ, రాచమల్ల సుగుణాకర్, ఆంజనేయులు, ఉమ్మర అలీ, స్వామి, శ్రీనివాస్ రెడ్డి, ఉమాదేవి, వనజ, శాంతా, పద్మావతి పాల్గొన్నారు.



# అన్న--అక్క మెంటర్‌షిప్‌తో జెడ్పీహెచ్ఎస్ పద్మానగర్‌లో ప్రత్యేక శిక్షణ ప్రారంభం

కరీంనగర్ జూలై 13నీలగిరి వార్త

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో విద్యా నైపుణ్యాలు, ఉన్నత విద్యపై అవగాహన పెంపొందించేందుకు అన్న--అక్క మెంటర్‌షిప్ కార్యక్రమంలో భాగంగా జెడ్పీహెచ్ఎస్ పద్మానగర్‌లో ప్రత్యేక శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) గణితశాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఎం. అర్చన, కళాశాల విద్యార్థులతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నోడల్ అధికారి మధు రాజేష్ మాట్లాడుతూ, డిగ్రీ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మార్గనిర్దేశం చేయడం ద్వారా ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం పెరుగుతుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఎం. దినేష్ కుమార్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం విద్యార్థులకు ఉన్నత లక్ష్యాల సాధనలో ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. డా. ఎం. అర్చన మాట్లాడుతూ, గణితం, సైన్స్‌తో పాటు ఉన్నత విద్య, పోటీ పరీక్షలు, కెరీర్ అవకాశాలపై నిరంతర మార్గదర్శకత్వం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనగా, ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ డా. పి. నితిన్ తదితరులు నిర్వాహకులను అభినందించారు.






# ప్రజావాణికి 156 ఫిర్యాదులు

నిజామాబాద్, జూలై 13, నీలగిరి వార్త

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 156 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ భుజంగరావు తో పాటు డీఆర్ఓ గీత, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, డీపీఓ శ్రీనివాస్ రావు, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# శాతవాహన కు అవార్డ్స్

## జె సి ఐ కరీంనగరం

నీలగిరివార్త కరీంనగర్ ప్రతినిధి



జె సి ఐ జోన్ 12 తేజస్ మీడికాన్ 2026 హైదరాబాదులోని క్షత్రియ హోటల్ నందు అవార్డ్స్ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు జెసిఐ కరీంనగర్ శాతవాహనకు వివిధ రకాల సామాజిక, కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను వివిధ కేటగిరిలో అవార్డ్స్ రావడం జరిగింది. అవార్డ్స్ రావడం పట్ల జేసీఐ కరీంనగర్ శాతవాహన ప్రెసిడెంట్ జీఖీవీ ఆవుల సుధాకర్ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ అవార్డ్స్ రావాడానికి కృషి చేసిన తన ఎల్ఓ మెంబర్స్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే జోన్ ప్రెసిడెంట్ గౌతమ్ కుమార్ జైన్ కి, ఓజజూ గుండం మహేందర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఆర్గనైజషన్ లో చేరి వారి యొక్క కమ్యూనికేషన్ స్కిల్స్, బిజినెస్సు ఇంప్రూవ్, సామాజిక సేవ చేయాలి అనే వారికి ఈ ఆర్గనైజేషన్ చాలా బాగా ఉపయోగపడుతుందని వివరాలకు 9059104560 నెంబర్ ని సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జెసిఐ కరీంనగర్ శాతవాహన ప్రెసిడెంట్ ఆవుల సుధాకర్ తో పాటు సెక్రటరీ, ఐపిపి సయ్యం సాయిబాబు,జీఖీణ లక్ష్మణ్ కుమార్ గొల్ల జెసి గంగుల శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లాలో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని ప్రతి అర్హత కలిగిన చిన్నారికి చేరేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. సోమవారం కామారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు స్వయంగా అల్బెండాజోల్ మాత్రలు అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు, కిశోరులకు సంవత్సరానికి రెండుసార్లు అల్బెండాజోల్ మాత్ర ఇవ్వడం ద్వారా నులిపురుగుల సమస్యను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. నులిపురుగుల కారణంగా పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం, శారీరక ఎదుగుదల మందగించడం, చదువుపై ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. జిల్లాలో అర్హులైన 2,46,177 మంది ప్రతి చిన్నారులకు , ప్రతి విద్యార్థికి నులిపురుగుల నివారణ మాత్ర అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు తప్పనిసరిగా మాత్ర వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని కోరారు. జూలై 20న నిర్వహించే మాప్-అప్ డే సందర్భంగా మొదటి విడతలో మాత్రలు తీసుకోలేకపోయిన పిల్లలకు తప్పనిసరిగా మాత్రలు అందచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. జె.వెంకటి,ప్రోగామ్ అధికారి డాక్టర్.రోహిత్ కుమార్,కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి, స్థానిక కౌన్సిలర్ అఖిల, జిల్లా విద్యాశాఖాధికారి మల్లికార్జున్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ చందన ప్రియ, ఎంఈఓ ఎల్లయ్య, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు వై. మాధవి, వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.








# తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకై ధర్నా

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిజాంసాగర్ చౌరస్తా వద్ద స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గంధం సంజయ్ ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ఎస్సీ, ఎస్టీ , బిసి ఈ బీసీ విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని టీజీవిపి కామారెడ్డి జిల్లా నాయకులు సంజయ్ ఆరోపించారు. ఫీజు రీఎంబర్స్మెంట్ పథకంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి అన్ని కళాశాల విద్యార్థులతో కలిసి న్యూ బస్టాండ్ నుండి నిజాంసాగర్ చౌరస్తా వరకు ర్యాలీగా వచ్చి ధర్నా నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అలాగే సుమారు 20 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీఎంబర్స్మెంట్ స్కాలర్షిప్ లపై ఆధారపడి చదువుకుంటున్నారని ఆయన తెలియజేశారు. అలాగే పది రోజుల కిందట 100 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేస్తామని ఇప్పటికీ విడుదల చేయలేని ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన దగ్గర్నే విద్యాశాఖను పెట్టుకున్నరు కాబట్టి వెను వెంటనే 11 వేల కోట్ల బకాయిలు గా ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రత్యేక 2 లక్షల మంది విద్యార్థులు చదువు మధ్యలోనే ఆపేసున్నారని 4.5 లక్షల మంది విద్యార్థుల సర్టిఫికెట్లు తీసుకోలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెనువెంటనే పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని టీజీవీబీ ఆధ్వర్యంలో కామారెడ్డి గడ్డ నుంచి 500 మంది విద్యార్థులతో హెచ్చరించడం జరుగుతుంది. వెంటనే విడుదల చేయకపోతే 5000 మంది విద్యార్థులతో అసెంబ్లీ ముట్టడించే వరకు ఊరుకోమని చెప్పేసి టీజీవిపి కామారెడ్డి గడ్డి నుండి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సవాల్ విసిరుతుందని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కళ్ళు తెరుచుకుని బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండి సమీర్ ఖాన్, మోహన్, భరత్, ధనుష్, అఖిల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినుల ప్రతిభను గుర్తించి నగదు బహుమతి ఇవ్వడం సంతోషం

## కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

దోమకొండ మండల కేంద్రంలోని పి ఎం ఎస్ హెచ్ ఆర్ ఐ, జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలలో గత సంవత్సరం ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు శ్రీరామ్ చిట్స్ వారు నిర్వహించిన నగదు బహుమతుల ప్రదానోత్సవం, సన్మాన కార్యక్రమంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామ్ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు విద్యార్థినుల ప్రతిభను గుర్తించి నగదు బహుమతి ఇవ్వడం సంతోషం అని, ప్రస్తుతం కామారెడ్డి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయనీ, వాటిని సరిగ్గా వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలని, ముఖ్యంగా బాలికలు చదువుతో అన్ని రంగాల్లో ముందుకు సాగాలనీ అన్నారు.




# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యుడిగా ఎంపికైన పాత శివ కృష్ణమూర్తికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సన్మానం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యుడిగా ఎంపికైన మాజీ కౌన్సిలర్ పాత శివ కృష్ణమూర్తి ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, పాత శివ కృష్ణమూర్తి కి రాష్ట్ర స్థాయి బాధ్యతలు రావడం కామారెడ్డి జిల్లాకు గర్వకారణమని అన్నారు. ఆర్యవైశ్య సమాజ అభివృద్ధికి, సంక్షేమానికి ఆయన మరింత కృషి చేసి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సన్మానానికి స్పందించిన పాత శివ కృష్ణమూర్తి, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మర్యాదపూర్వకంగా సన్మానించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి జూలూరి సుధాకర్,క్రిడా అధ్యక్షులు నర్సా గౌడ్, మాజీ కౌన్సిలర్లు సలీం,పిడుగు సాయిబాబు, చేవెళ్ల రాజు, బల్ల శ్రీనివాస్,ఉన్నారు.



# 10వ వార్డులో 'సర్' ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు

### ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసిన కౌన్సిలర్ సిరిగిరి సంగీత-శ్రీకాంత్

### కౌంటర్ లను పరిశీలించిన తహశీల్దార్ జయంత్ కుమార్, ఆర్.ఐ.లు శ్రీనివాస్, శ్రీధర్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ(ఎస్.ఐ.ఆర్) ప్రక్రియలో భాగంగా సోమవారం వేములవాడ పట్టణంలోని 10వ వార్డు ఓల్డ్ అర్బన్ కాలనీ వాటర్ ట్యాంక్ వద్ద స్థానిక కౌన్సిలర్ సిరిగిరి సంగీత- శ్రీకాంత్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి సర్ నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వార్డులోని ఓటర్లు ప్రత్యేక కేంద్రం వద్దకు వచ్చి దరఖాస్తు ఫారంలను నింపి బి.ఎల్.వోలకు అందించేలా ఏర్పాట్లు చేశారు. దీంతో వార్డులోని ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అక్కడికక్కడే దరఖాస్తులు నింపి బీఎల్ఓ లకు అందజేశారు. విషయం తెలుసుకున్న స్థానిక తహశీల్దార్ జయంత్ కుమార్ ప్రత్యేక కౌంటర్ వద్దకు వచ్చి దరఖాస్తు ప్రక్రియను పరిశీలించి బి.ఎల్.ఓ తో పాటు ఓటర్లకు సర్ ప్రక్రియకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే తమను సంప్రదించాలని కోరారు. ఈ క్రమంలో సర్ ప్రక్రియ సాఫీగా సాగేలా, దరఖాస్తు ఫారంలు నింపడంలో వార్డ్ లోని ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసిన కౌన్సిలర్ కు తహసీల్దార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు ఈ కౌంటర్ల ఏర్పాటుకు ముందు సర్ ఫారంలను ఎలా నింపాలో తెలియక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ఇప్పుడు ఈ కౌంటర్ల ఏర్పాటుతో ప్రక్రియ చాలా సులభంగా మారిందని కౌన్సిలర్ చేసిన ఏర్పాట్ల పట్ల వార్డ్ ప్రజలు సైతం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ శ్రీనివాస్, శ్రీధర్, బి.ఎల్.ఓలు మీనాక్షి, హసీనా, ఆర్ఫీ రఫియా, వార్డ్ ఆఫీసర్ రహీంతో పాటు వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.







# ఆరుద్ర నక్షత్రం సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

### -- శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ, జూలై 13: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శైవ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆలయ అర్చకులు, వేదపండితులు శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు, అనంతరం సదస్యం ఏకాంతముగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, సమృద్ధి కోసం ప్రత్యేక పూజలు చేశారు.ఆరుద్ర నక్షత్రం పరమశివునికి అత్యంత ప్రీతికరమైన నక్షత్రంగా మరియు జన్మ నక్షత్రంగా భావిస్తారు. ఈ రోజున మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, రుద్రపారాయణం, శివార్చన నిర్వహిస్తే ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సకల శుభఫలితాలు లభిస్తాయని శైవాగమ శాస్త్రాలు పేర్కొంటున్నాయి. సోమవారం, ఆరుద్ర నక్షత్రం, చతుర్ధశి ఒకే రోజు రావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తరించారు.ఇదిలా ఉండగా, శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో కూడా సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. స్వామివారికి 266 అభిషేకాలు నిర్వహించగా, 3,509 మంది భక్తులు కోడె మొక్కులు సమర్పించారు. ముఖ్యంగా ఆరుద్ర నక్షత్రం సందర్భంగా అభిషేక సేవలకు అపూర్వ స్పందన లభించింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఒకే రోజులో 266 అభిషేక టికెట్లు నమోదవడం విశేషంగా నిలిచింది. ఇది శ్రీ భీమేశ్వర స్వామివారిపై భక్తులకున్న అపారమైన విశ్వాసానికి నిదర్శనంగా ఆలయ వర్గాలు పేర్కొన్నాయి.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు, సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేసి దర్శనాలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టారు. ఆరుద్ర నక్షత్రం, సోమవారం యోగం సందర్భంగా వేములవాడ క్షేత్రం శివనామస్మరణతో మారుమోగగా, భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి ఆనందంగా తిరుగు ప్రయాణమయ్యారు.









# పాము కాటుకు గురైన వాటర్ మ్యాన్ ను పరామర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్ర మున్సిపాలిటీలో వాటర్ మ్యాన్ గా విధులు నిర్వహిస్తున్న దేవునిపల్లి గ్రామానికి చెందిన సామల శ్రీనివాస్ (40) పాముకాటుకు గురయ్యాడు. ఎమ్మార్వో కార్యాలయం పక్కన వాటర్ ట్యాంకుల వద్ద విధులు నిర్వహిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. పాముకాటుకు గురైన శ్రీనివాస్ ను సహచరులు వెంటనే కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని బాధితుడుని పరామర్శించారు. ఆయనకు అందుతున్న వైద్య సేవల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితుడు ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో ప్రత్యేకంగా మాట్లాడి చికిత్సకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని కోరారు.



# అనంతపల్లి ఎంపిపిఎస్ పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ చిలుక బాబు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం లోని అనంతపల్లి గ్రామంలో ఎంపిపిఎస్ పాఠశాలలో గ్రామ సర్పంచ్ చిలుక బాబు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండజోల్ పంపిణీ చేయడం జరిగింది ఇది నూలు పురుగులు కలుషిత ఆహారం ,నీరు మరియు అపరిశుభ్రత వల్ల వస్తాయి వీటి నివారణకు ఆల్బెండజోల్ మాత్రాలు వాడాలి నులిపురుగులు అనేవి ప్రేగులో పెరిగి పరాన జీవులు. ఇవి మనము తినే ఆహారం నుండి పోషకాలను పీల్చుకుంటాయి. దీనివల్ల పిల్లలు, పెద్దలు ,రక్తహీనత, పోషక హర లోపానికి గురవుతాయి. అలాగే ఆహారం తినే ముందు చేతులు కడుక్కోవడం, పాదరక్షలు ధరించడం పరిసరాలను శుభ్రం ఉంచు కోవడం చాలా ముఖ్యం. విద్యార్థిని విద్యార్థులు మీరు రాబోయే భవిష్యత్తులో మీరే ముందు ఆదర్శంగా ఉండాలని కోర్చున్నాను మన తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం ఎంతో కృషి చేస్తున్నారు దానిని మనము ఉపయోగించుకొని ఇతరుల గురించి మన ప్రభుత్వ పాఠశాలలో విద్య చాలా మంచిగా చెప్పడం జరుగుతుంది. మధ్యాహ్న భోజనము మరియు వారానికి రెండుసార్లు కోడిగుడ్లు మరియు రాగి జావా అలాంటివి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీనిని మనం ఉపయోగించుకొని మన నాలెడ్జ్ ని పేచుకొని రాబోయే కాలానికి మనం ముందుండాలని నేను కోరుచున్నాను ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ప్రేమ్ సాగర్ మరియు ఉపాధ్యాయులు శ్రీనివాసచారి ఆశవర్కర్ యశోద, లక్ష్మి. అంగన్వాడి టీచర్ బైరి లత తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ప్రజావాణిలో 114 దరఖాస్తులు స్వీకరణ





## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన 114 దరఖాస్తులను స్వీకరించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులను కలెక్టర్ స్వయంగా వారి సమస్యలను తెలుసుకున్నారు. అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ, వాటిని ప్రాధాన్యతతో పరిశీలించి నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.అనంతరం పెండింగ్ దరఖాస్తుల పై ఆరా తీశారు. తహసీల్దార్ లు, ఆయా శాఖల అధికారులు ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులతో పాటు, ఆయా సంక్షేమ, అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని, ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండరాదని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, ఎన్.వై. గిరి, పీడీసీ రవితేజ, డిఆర్ఓ పాండు, జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ ఫంక్షన్ హాల్ యజమానుల అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

### అసోసియేషన్ అధ్యక్షుడిగా తోట నర్సయ్య ఏకగ్రీవ ఎన్నిక

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడలో ఫంక్షన్ హాల్ ఓనర్స్ అండ్ లీజర్స్ అసోసియేషన్ ముఖ్య సమావేశంఫంక్షన్ హాల్ నిర్వాహకుల సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ ప్రతిజ్ఞ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం మరియు పరిసర గ్రామాల్లోని ఫంక్షన్ హాల్ యజమానుల అసోసియేషన్ (ఫంక్షన్ హాల్ ఓనర్స్ & లీజర్స్ అసోసియేషన్) ముఖ్య కార్యవర్గ సమావేశం ఆదివారం వేములవాడలో జరిగింది. ఈ సమావేశంలో అసోసియేషన్ అభివృద్ధి కోసం కీలక నిర్ణయాలు తీసుకోవడంతో పాటు, నూతన కార్యవర్గ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా తోట నర్సయ్య ఎన్నికయ్యారు. అలాగే, వైస్ ప్రెసిడెంట్‌గా రాపెల్లి దేవదాసు సెక్రటరీగా దూలం సంపత్ జాయింట్ సెక్రటరీగా బింగి మధు, మరియు క్యాషియర్‌గా మంచాల రాజశేఖర్ ఎన్నికయ్యారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా తాటికొండ రాజయ్య మరియు కెంద గంగాధర్‌లను నియమించారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు, వేములవాడ మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఫంక్షన్ హాల్ నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడానికి మరియు యజమానుల హక్కులను కాపాడటానికి కలిసికట్టుగా పనిచేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. బుకింగ్ ప్రక్రియను మరింత పారదర్శకంగా మార్చడం, సేవా నాణ్యతను పెంచడం మరియు పరిపాలనాపరమైన ఇబ్బందులను తొలగించడంపై దృష్టి సారిస్తామని తెలిపారు. అంతేకాకుండా, ప్రభుత్వం మరియు స్థానిక



అధికారులతో సమన్వయం చేసుకుంటూ, ఫంక్షన్ హాల్ వ్యాపార రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో వేములవాడ మరియు పరిసర ప్రాంతాల నుండి పలువురు ఫంక్షన్ హాల్ యజమానులు మరియు లీజర్లు పాల్గొన్నారు. నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ వారు చేపట్టిన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు.

# శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులకు రూ.54 వేల విరాళం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ, జూలై 13: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆలయ అభివృద్ధి, విస్తరణ పనుల కోసం అమెరికాలో నివసిస్తూ హనుమకొండకు చెందిన చామల చందన--వివేకానంద్ కుటుంబ సభ్యులు రూ.54,000 విరాళంగా అందజేశారు.ఈ విరాళాన్ని ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ స్వీకరించి, దేవస్థానం తరపున దాత కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం దాత కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి వేదాశీర్వచనం అందజేసి, స్వామివారి శేషవస్త్రం, లడ్డు ప్రసాదం, తీర్థ ప్రసాదాలను అందించి ఆశీర్వదించారు.



# ఒకే రోజు రూ.12.25 లక్షల విలువైన ఐదు ఎల్‌వోసీల మంజూరు

### బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..

### ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన బాధిత కుటుంబ సభ్యులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా అత్యవసర వైద్య చికిత్స అవసరమైన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు ఒకే రోజు మొత్తం రూ.12 లక్షల 25 వేల విలువైన ఐదు ఎల్‌వోసీలను (రూాజ) మంజూరు చేయించి బాధిత కుటుంబాలకు ఊరట కల్పించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన మాసం ప్రశాంత్ తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న వెంటనే విప్ ఆది శ్రీనివాస్ స్పందించారు.నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో స్వయంగా మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.4 లక్షల ఎల్‌వోసీ మంజూరు చేయించారు.అదేవిధంగా గాంధీనగర్‌కు చెందిన కూరగాయల అనితకు రూ.3 లక్షలు, జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం తుర్తి గ్రామానికి చెందిన బోయినీ అంజయ్యకు రూ.2.50 లక్షలు, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామానికి చెందిన సింగారపు రాజశేఖర్‌కు రూ.2 లక్షలు, సిరిసిల్ల పట్టణానికి చెందిన నక్క జోయెల్‌కు రూ.75 వేల విలువైన ఎల్‌వోసీలను వైద్య చికిత్స కోసం మంజూరు చేయించారు.ప్రభుత్వ సహాయం సకాలంలో అందడంతో బాధిత కుటుంబాలు ఆనందం వ్యక్తం చేశాయి. తమకు అండగా నిలిచి వైద్య చికిత్స కోసం అవసరమైన ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలకు అవసరమైన సమయంలో వెంటనే స్పందిస్తూ, పేదల వైద్య అవసరాలకు ప్రభుత్వం తరపున సహాయం అందించే విషయంలో ఆది శ్రీనివాస్ నిరంతరం కృషి చేస్తున్నారని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు..





# "సర్" కార్యక్రమంపై ప్రతి ఓటరుకు అవగాహన కల్పించాలి

పోలింగ్ బూత్ ఏజెంట్లకు, సభ్యులకు ప్రత్యేక సమావేశం నిర్వహించిన

బిఆర్ఎస్ పార్టీ వేములవాడ

నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ

లక్ష్మీనరసింహారావు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండలంలోని సిరికొండ, కథలాపూర్, పెగ్గర్ల, ఊటుపల్లి, దూలూరు, భూషణ్ రావుపేట, చింతకుంట, రాజారాతండా గ్రామాలలో గల పోలింగ్ బూత్ ఏజెంట్లకు సభ్యులకు సోమవారం సర్ కార్యక్రమం పై ప్రత్యేక సమావేశాన్ని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ చల్మెడ లక్ష్మీనరసింహారావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా గురించి బూత్ లెవెల్ ఏజెంట్లకు తప్పనిసరిగా అవగాహన ఉండాలని, సర్ కార్యక్రమంపై అప్రమత్తంగా ఉండి అర్హులందరికీ ఓటు కల్పించేలా బూత్ లెవల్ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేయాలని వారికి సూచించారు. సమావేశంలో మండల సీనియర్ నాయకులు, మండల సర్పంచులు, కార్యకర్తలు, బూత్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంక్షోభానికి కారకులు గులాబీ పార్టీ

మంత్రి వివేక్..

కేకే 6వ గని కోసం కృషి చేస్తాం...

తండ్రి స్ఫూర్తితో తనయులు వివేక్, వినోద్, మనవడు వంశీకృష్ణ..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**



సింగరేణి సంస్థకు తలమానికం తాడిచెర్ల బ్లాక్ రెండోవ గని అని కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. టి.ఆర్.ఎస్ పార్టీ పగ్గల కోసం కేటీఆర్, హరీష్ రావుల నడుమ కొట్లాట జరుగుతుందని మంత్రి వ్యాఖ్యానించారు. మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి వివేక్ మాట్లాడారు. సింగరేణి అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. తాడిచెర్ల బ్లాక్ కు 40 సంవత్సరాల జీవిత కాలం ఉంటుందని, 430 మిలియన్ టన్నుల నాణ్యమైన బొగ్గు ఉందని దాదాపు 300 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే అవకాశాలు ఉన్నాయి అని పేర్కొన్నారు. దాదాపు మూడు వేల మందికి పర్మినెంట్ ఉద్యోగాలు లభించడంతో పాటు పరోక్షంగా 50వేల కుటుంబాలకు పైగా జీవనాధారం ఉంటుందని అన్నారు. ఈ బ్లాక్ కోసం తనతో పాటు తన కుమారుడు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చేసిన కృషిని గుర్తు చేశారు. సింగరేణి సంస్థ అభివృద్ధే ఏకైక లక్ష్యంగా నూతన గనులు అవసరం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నపం చేయడం జరిగిందన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో సింగరేణి యాజమాన్యం చేత తాడిచెర్ల బ్లాక్ రెండో గని తమతో సాధ్యం కాదని గులాబీ దళానికి అనుకూలమైన ఏ.ఎం.ఆర్ కంపెనీకి ఇవ్వడం కోసం ఎత్తుగడలు వేసారని చెప్పారు. సింగరేణి యాజమాన్యంచే లిఖితపూర్వకంగా రాయించేలా ఒత్తిడి తెచ్చారని అలాగే పార్లమెంటులో బొగ్గు గనుల వేలం పాటలకు సంతకాలు చేశారని చెప్పారు. సింగరేణి సంస్థను కోలుకోలేని విధంగా టిఆర్ఎస్ పాలనలో దెబ్బతీశారని ఆరోపించారు. సింగరేణి నిధులన్నీ సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్ కు తమ గుత్తా సొమ్ముగా తరలించడం జరిగిందని తెలిపారు. సింగరేణి సంస్థను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణికి సంబంధించిన మిగతా మూడు గనులు సైతం కేటాయించాలని అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కేంద్రాన్ని కోరుతామని తెలిపారు. మందమర్రి ఏరియాలో గత పది సంవత్సరాల క్రితం ప్రజాభిప్రాయ సేకరణ పూర్తి చేసిన కేకే 6వ గని కోసం కృషి చేస్తామని స్పష్టం చేశారు. సింగరేణి సంస్థకు పూర్వ వైభవం తీసుకురావడమే తమ లక్ష్యం అన్నారు. సింగరేణి సంస్థ కార్యాలయాలకు అగ్గి పెట్టాలని, ఆస్తులు ధ్వంసం చేయాలని చెప్పిన ఏకైక పార్టీ బి.ఆర్.ఎస్ అని అన్నారు. దీనిని సింగరేణి ఉద్యోగులు గమనించాలని, గులాబీ పార్టీ నాయకులు బొగ్గు గనులు, కార్యాలయాల వద్దకు వస్తే కార్మికులు నిలదీయాలని మండిపడ్డారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుదలకు చర్చిస్తామని తెలిపారు. తమ ప్రభుత్వం చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలు సహించలేక ప్రతిపక్షాలు బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయి అన్నారు. గతంలో తన తండ్రి దివంగత కాక వెంకటస్వామి కార్మికుల సంక్షేమానికి చేసిన సేవలు గుర్తు చేశారు. నష్టాల్లో ఊబిలో కూరుకుపోయిన సింగరేణి సంస్థను గట్టెక్కించి లక్ష మంది కార్మికులు, ఉద్యోగులు రోడ్డున పడకుండా కాపాడిన విషయం ప్రస్తావించారు. తండ్రి స్ఫూర్తితో మంత్రి వివేక్, ఎమ్మెల్యే వినోద్ ఇరువురు సోదరులతో పాటు మంత్రి కుమారుడు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రఘునాథరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మంద తిరుమల్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పైడిమల నర్సింగ్, మండల అధ్యక్షుడు కడారి జీవన్, సొతుకు సుదర్శన్ సహా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 13 లక్షల విలువ గల 90 మొబైల్ ఫోన్లు రికవరీ

యజమానులకు అందజేత.

జజ×= తో విశిష్ట విజయాలు సాధిస్తున్న జిల్లా పోలీసులు.

76.8% మొబైల్ రికవరీ రేటుతో రాష్ట్రంలో మూడవ సంవత్సరం మొదటి స్థానం.

మొబైల్ ఫోన్ పోయిన,చోరికి గురైనా www.ceir.gov.in (CEIR ) అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలి.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్.రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసులు మొబైల్ ఫోన్ రికవరీలో 76.8% శాతం మొబైల్ రికవరీ రేటు సాధించి,రాష్ట్రంలో మూడవ సంవత్సరం ప్రథమ స్థానంలో నిలవడం జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతర పర్యవేక్షణ,సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించిన తీరుకు నిదర్శనమని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.సోమవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సెల్ ఫోన్ రికవరీ మేళాలో జిల్లాలో గత కొన్ని రోజుల నుండి పోయిన,చోరీకి గురైన సుమారు 13లక్షల రూ.విలువ గల 90 ఫోన్ల ఆచూకీ మన రాష్ట్రంలోనే కాకుండా పొరుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి రికవరీ సంబంధిత మొబైల్ ఫోన్ల యజమనులకి అందజేయడం జరిగింది. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ లేనిదే ఒక చిన్న లావాదేవీ కూడా చేయలేని, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్ వంటివి మొబైల్లో సేవ్ చేసి పెట్టుకుంటారని తెలిసిన నేరగాళ్లు మొబైల్ దొంగిలించి,వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే,గూగుల్ పే తదితర మధ్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుందన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే CEIR పోర్టల్ ( https://www.ceir.gov.in ) నందు బ్లాక్ చేసి, సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు.ప్రజలకు ముఖ్య గమనిక.సెకండ్హ్యాండ్ మొబైల్ ఫోన్ కొనుగోలు చేసే వారు తప్పనిసరిగా సంబంధిత మొబైల్ షాప్ యజమాని నుండి బిల్లు లేదా రసీదు తీసుకోవాలని,తక్కువ ధరకు లభిస్తుందని భావించి,దొంగిలించబడిన ఫోన్ అని తెలియక కొనుగోలు చేసిన అమాయక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దొంగిలించబడిన మొబైల్ ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు.మొబైల్ ఫోన్ అమ్మలనుకునే వారు తప్పని సరిగా సంబంధిత కంపెనీలకు ఎక్స్చేంజ్ , విక్రయించాలే తప్ప తెలియని వ్యక్తులకు లేదా అనధికారికంగా మొబైల్ షాపులకు విక్రయించవద్దని, ఇటువంటి మొబైల్ ఫోన్లు సైబర్ నేరాలకు వినియోగించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా జిల్లాలో పోయిన మొబైల్ ఫోన్స్ రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్ ,కానిస్టేబుల్ రాజాతిరుమలేష్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.పోయిన మొబైల్ ఫోను మళ్లీ దొరకదనుకున్న మొబైల్ ఫోన్ జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు జిల్లా ఎస్పీ కి, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్.ఐ సురేష్, ఐటి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్, ఆర్.ఐ యాదగిరి,కానిస్టేబుల్ రాజాతిరుమలేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాలలో నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ చేసిన సర్పంచ్ ముత్త సంజన మహేష్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఆరోగ్య శాఖ మరియు గ్రామీణ ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు ఎస్ఆర్ఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను గ్రామ సర్పంచ్ ముత్త సంజన మహేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముత్త సంజన మహేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం పేగుల్లో నివసించే పరాన్నజీవులైన రౌండ్వార్మ్, హుక్వార్మ్, విప్వార్మ్ వంటి నులిపురుగులను నిర్మూలించి, వాటిని శరీరం నుంచి బయటకు పంపించడం. దీనివల్ల విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలను నివారించవచ్చని తెలిపారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మాత్రను తీసుకోవాలని, పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.






# కల్లు తాగించి వృద్ధ మహిళల ఆభరణాలు అపహరించిన దొంగ అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**




కేసు వివరాలు వెల్లడించిన ఎల్లారెడ్డి సీఐ డి. రాజారెడ్డి, తేది 11-07-2026న ఫిర్యాదుదారుడు తలారి సంగయ్య తన తల్లి తలారి దుర్గవ్వ మరియు పక్కింటి మహిళ కుక్కల పోశవ్వతో కలిసి ఇంటి వద్ద ఉండగా, ఓ గుర్తు తెలియని వ్యక్తి బెయిల్ పనిమీద వచ్చానని చెప్పి ఇంట్లోకి ప్రవేశించాడు. అనంతరం వారికి కల్లు తాగించి, వారు అప్రమత్తంగా లేని సమయంలో తలారి దుర్గవ్వను బలవంతంగా కిందకు వంచి ఆమె మెడలో ఉన్న సుమారు 12 గ్రాముల బంగారు గుండ్ల తాడును తెంచుకొని, కుక్కల పోశవ్వ చేతికి ఉన్న సుమారు 40 గ్రాముల వెండి పట్టే కడెంను లాక్కొని అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ ఘటనపై ఫిర్యాదుదారుడు ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసరావు పర్యవేక్షణలో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి కేసు దర్యాప్తు చేపట్టారు.కేసు వివరాల్లోకి వెళ్తే.గతంలో బాన్సువాడ, ఎల్లారెడ్డి, లింగంపేట పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన దొంగతనం కేసుల్లో అరెస్టై జైలుకు వెళ్లిన ఇద్దరు నిందితులకు అక్కడ పరిచయం ఏర్పడింది. వారిలో ఒకరు తన ఇంట్లోని బీరువాలో నగదు, బంగారం ఉన్నాయని చెప్పడంతో, మరో నిందితుడు వాటిని ఎలాగైనా దొంగిలించాలని ముందుగానే పథకం రచించాడు. బెయిల్‌పై విడుదలైన అనంతరం నిందితుడు లింగారెడ్డిపేటలోని ఆ వ్యక్తి ఇంటికి వెళ్లాడు. అయితే బీరువాలో ఎలాంటి విలువైన వస్తువులు దొరకకపోవడంతో అక్కడ ఉన్న వృద్ధ మహిళలకు కల్లు తాగించి మత్తులోకి నెట్టాడు. అనంతరం ఒక మహిళ మెడలోని బంగారు గుండ్ల తాడును, మరో మహిళ చేతికి ఉన్న వెండి పట్టే కడెంను అపహరించి అక్కడి నుంచి పరారయ్యాడు. దర్యాప్తులో భాగంగా బాధితులు, స్థానికుల నుంచి వివరాలు సేకరించి, సీసీ కెమెరా దృశ్యాలు, పాత నేరస్తుల రికార్డులను విశ్లేషించిన పోలీసులు నిందితుడిని గుర్తించారు. ఈ క్రమంలో దొంగిలించిన బంగారు ఆభరణాలను విక్రయించేందుకు ఎల్లారెడ్డిలోని బంగారు దుకాణాల వైపు వెళ్తుండగా, బాలాగౌడ్ ఫంక్షన్ హాల్ సమీపంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతడు ఈ నేరానికి పాల్పడినట్లు అంగీకరించడంతో కేసును ఛేదించారు.నిందితుడు నీరుడి సాయిలు, తండ్రి: బాలయ్య, వయస్సు: 49 సంవత్సరాలు, వృత్తి: కూలీ, నివాసం: కొండాపూర్ గ్రామం, లింగంపేట మండలం.నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం న్యాయస్థానం ముందు హాజరుపరచనున్నట్లు ఎల్లారెడ్డి సీఐ తెలిపారు.ఈ కేసును కేవలం 48 గంటల్లో ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేసి, దొంగిలించిన మొత్తం ఆస్తిని స్వాధీనం చేసుకున్న దర్యాప్తు అధికారి ఎల్లారెడ్డి సీఐ డి. రాజారెడ్డి, ఎస్ఐ ఎన్. రాజు, కానిస్టేబుళ్లు శ్యామ్, ఇద్రీస్, సంజీవ్, వసుందర్, విజయ్లు సాంకేతిక ఆధారాలు, సీసీ కెమెరా దృశ్యాలు మరియు విశ్వసనీయ సమాచారాన్ని సమర్థవంతంగా వినియోగించి కేసును విజయవంతంగా ఛేదించినందుకు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# బావుసాయిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

గ్రామ ఉపసర్పంచ్ తిక్కల నవీన్ ఆధ్వర్యంలో

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని బావుసాయిపేట గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బావుసాయిపేట గ్రామ ఉపసర్పంచ్ తిక్కల నవీన్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ రమాదేవి అంగన్‌వాడీ టీచర్ బైరగొని మాధవి ఆశా వర్కర్ తిక్కల బాబాయి ఉమా పాల్గొన్నారు విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రతి విద్యార్థికి నులిపురుగుల నివారణ మాత్రలు అందించి, వాటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పిల్లల ఆరోగ్యమే మన సమాజ భవిష్యత్తుకు బలమైన పునాది అని తెలియజేశారు.